జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి మంగళవారం 23 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# సరికొత్తగా పల్లెవెలుగు

- కొత్త ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు' అయినా సరే ఏసీ ఉండాలి: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- పల్లెవెలుగుతో సహా కొత్త ఈవీ బస్సులన్నీ ఏసీవే ఉండాలని సీఎం ఆదేశం
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1,450 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు నిర్ణయం
- ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో కొత్త ఈవీ బస్సులు
- గోదావరి పుష్కరాల కోసం జిల్లాల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సూచన



**అమరావతి**

ఏపీఎస్‌ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే అయ్యుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొత్త ఎలక్ట్రిక్ బస్సు తప్పనిసరిగా ఏసీ సౌకర్యంతో ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే 'పల్లెవెలుగు' బస్సులకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల రోడ్‌మ్యాప్‌పై మంగళవారం నాడు సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1,450 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. రాబోయే ఐదేళ్లలో మొత్తం 8,819 డీజిల్ బస్సుల స్థానంలో దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే ప్రణాళికకు ముఖ్యమంత్రి - మిగతా3లో



## చైనా, పాక్‌ల నుంచి ముప్పు.. భారత్ సిద్ధంగా ఉండాలి

- ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయి
- మన ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారు
- ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్



## పిపిపి విధానంతోనే మెడికల్ కాలేజీలు, హాస్పటల్స్ అభివృద్ధి సాధ్యం

విజయవాడ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సీ.ఎస్.ఆర్ నిధుల కోసం కృషి


: ఎంపీ కేశినేని శివనాథ్

ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల బాలికల హాస్టల్ భవనం ప్రారంభోత్సవం

మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి హాస్టల్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె, కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇండియాలోనే బెస్ట్ పాలసీ పీపీపీ విధానం రాష్ట్రానికి తీసుకురావటం జరిగింది. జాతీయ వైద్య కమిషన్ ఆరోగ్య స్థాయి సంఘం సూచించిన పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీలు, హాస్పటల్స్ అభివృద్ధి సాధ్యమని విజయవాడ ఎంపీ కేశినేని - మిగతా3లో



## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- రేపు ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

## ఇండోపాక్ న్యూక్లియర్ వార్ ఆపాను

- లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడారు
- మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారు
- ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారు
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



## యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం కోర్సులు

- ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 50 వేల మంది టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణకు లక్ష్యం
- 2026 జనవరిలో స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహణకు నిర్ణయం



**అమరావతి**

రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర యువతకు భవిష్యత్ సాంకేతికతలో నైపుణ్యాలు అందించేందుకు క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేలా దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ - మిగతా3లో

# తగ్గుతున్న నిఘా పెరుగుతున్న కేసులు



పాత నేరస్థులపై పోలీస్ శాఖ నిర్లక్ష్యం

జైళ్ల నుంచి విడుదలయ్యాక నిఘా కరవు

'సర్వే సమాచారం' నిష్ప్రయోజనంగా మారిందనే విమర్శలు

నేరస్థులను గుర్తించేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించని పోలీస్ శాఖ

**హైదరాబాద్**

రాష్ట్రంలో పాత నేరస్థులు మళ్లీ కేసుల్లో ఇరుక్కుంటున్న కేసులు ఎక్కువైపోతున్నాయి. ఈ క్రమంలో పాత నేరస్థుల మనస్తత్వం తెలిసిన పోలీసులు చెప్పిన మాటలివి. 'తెలిసో తెలియకో చేసిన నేరంలో ఒకసారి జైలుకు వెళ్లి వచ్చినప్పుడే నేరస్థుడిలో మార్పు అనేది కనిపించాలి. కానీ రెండోసారి కూడా నేరానికి పాల్పడి కటకటాల పాలైతే మాత్రం అతడు అంత సులువుగా మారేందుకు అవకాశం ఉండదు.' అందుకే పాత నేరస్థులపై తరచూ నిఘా ఉంచాలని సీనియర్ పోలీసులు చెబుతూ ఉంటారు. ఇందుకు జైళ్ల నుంచి విడుదలైన వారి కదలికలపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులు ఓ కన్నేయాల్సి ఉంటుంది. అయితే గతంలో జైళ్ల నుంచి విడుదలయ్యే నేరస్థులపై నిఘా ఉంచేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించే ఆనవాయితీ అంటూ ఉండేది. కానీ, తాజా పరిణామాలు చూస్తుంటే పాత నేరస్థుల విషయంలో పోలీసు శాఖ నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి 2018 జనవరిలోనే తెలంగాణ వ్యాప్తంగా పాత నేరస్థులను నియంత్రించే విషయంలో పోలీస్‌శాఖ ఓ ప్రణాళికను రూపొందించింది. పోలీసుశాఖ సకల నేరస్థుల సమగ్ర సర్వే పేరిట కీలక సమాచారాన్ని సేకరించింది. అప్పట్లో హైదరాబాద్‌లో - మిగతా3లో

## ఆశ్చర్యపరిచే నిర్ణయాలు!

- యువ నాయకత్వంపై మోదీ సర్కారు ఫోకస్
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడంతో కమలనాథులు ఫుల్ జోష్‌లో ఉన్నారు
- పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లోనూ ఇదే జోరు చూపించాలన్న పట్టుదలతో ఉన్నారు
- కేంద్ర కేబినెట్‌లో యువ నేతలకు మరిన్ని కొలువులు కట్టబెట్టడానికి కసరత్తు
- మోదీ 3.ఓ కేబినెట్‌లో యువతరానికి త్వరలో తగిన ప్రాధాన్యం దక్కబోతోంది



# తగ్గుతున్న నిఘా, పెరుగుతున్న కేసులు

-మొదటిపేజీ తరువాయి
41,800, సైబరాబాద్‌లో 42,360, రాచకొండలో 15,970 మంది పాత నేరస్థులు ఉన్నట్లు గుర్తించారు. అలా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.8 లక్షల మంది ఉన్నట్లు వివరాలను సేకరించారు.

అంతర్రాష్ట్ర నేరస్థుల చిట్టానూ వారు తేల్చారు. పోలీసులంతా పాత నేరస్థుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. నేరస్థుల ఆధార్, రేషన్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, వేలిముద్రలు, పాన్‌కార్డు, గ్యాస్, విద్యుత్తు కనెక్షన్ల, సామాజిక మాధ్యమ ఖాతాల సమాచారం వివరాలు ఆరా తీయడమే కాకుండా ఆయా ధ్రువీకరణ పత్రాల ప్రతులను సైతం సేకరించారు. నేరస్థుల ప్రస్తుత, శాశ్వత చిరునామాలతో కూడిన ఇళ్లకు జియో ట్యాగింగ్ సైతం చేశారు. ఇలా పలు అంశాలతో కూడిన సమగ్ర వివరాలను సేకరించారు. అలా సేకరించిన నివేదికలో నిక్షిప్తం చేశారు.

**విలువైన సమాచారం ఉంది, వినియోగం ఏదీ**

ముందుగా చేపట్టిన 30 శాతం మంది వరకు నేరస్థుల ఆచూకీ లభించలేదు. అలాంటివాళ్లే కరడుగట్టిన నేరాలకు పాల్పడుతున్నారని భావించారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అలాంటి వారి విలువైన సమాచారం సేకరించారు. అయితే, తర్వాత ఆ సమాచారంతో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే ప్రణాళిక లోపించింది. దీంతో వ్యవస్థీకృత నేరాల నియంత్రణకు అవసరమైన విలువైన సమాచారం నిష్ప్రయోజనంగా మారిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాత నేరస్థులపై తరచూ నిఘా ఉంచితే నిజామాబాద్, హైదరాబాద్ లాంటి ఘటనలు పునరావృతం అయ్యే పరిస్థితులు దాదాపు ఉండవనే భావన కలుగుతోంది.

**రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనలు :**

హైదరాబాద్‌లో సెల్ ఫోన్ చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అన్సారీ ఓ కానిస్టేబుల్‌తో పాటు ఏకంగా ఐపీఎస్ అధికారిపైనే కత్తితో దాడికి యత్నించిన ఘటన అప్పట్లోనే సంచలనం రేపింది. 20కి పైగా నేరాల్లో ప్రమేయమున్న అన్సారీ అంతగా బరితెగించేంత వరకు ఎందుకు పోలీసులు ఎందుకు నిలువరించలేకపోయారనే ప్రశ్న అందరిలో మెదులుతోంది.

గత అక్టోబరులో నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి హత్య చేసి అనంతరం ఎన్‌కౌంటర్‌లో మరణించిన రియాజ్ 2021 నుంచి నేరాలకు పాల్పడుతున్నాడు. చోరీల నుంచి మొదలుకొని హత్యల వరకు మొత్తం 61 కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రియాజ్ నాలుగేళ్లుగా నేరాలకు పాల్పడుతూనే ఉన్నప్పటికీ అతడిపై నిఘా ఉంచడంలో మాత్రం పోలీసు శాఖ విఫలమైందనే ఆరోపణలు సైతం వస్తున్నాయి.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్డు ధర

**విజయవాడ :** నాన్‌వెజ్ ప్రియులకు ఇది బ్యాడ్‌న్యూస్ అనే చెప్పవచ్చు. ఇప్పటికే కోడి గుడ్ల ధరలు పెరుగుతోండగా.. దానితో పాటు చికెన్ ధరలు కూడా భగ్గుమంటున్నాయి. త్వరలో క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి లాంటి ప్రధాన పండుగలు వస్తుండటంతో వివిధ ప్రాంతాలకు కోళ్ల సరఫరా పెరిగిపోయింది. దీంతో డిమాండ్ కారణంగా చికెన్ ధరలు పెరిగిపోతున్నాయి. దాణా ఖర్చులు పెరుగడంతో కోళ్ల ఫామ్స్ నిర్వహణ కూడా యజమానులకు కష్టంగా మారిపోయింది. దీంతో ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. గుడ్లు, చికెన్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీంతో పండుగ వేళ సామాన్యులకు భారం తప్పడం లేదు. మరికొన్ని రోజుల పాటు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని తెలుస్తోంది.నెల క్రిందట గుడ్డు ధర రూ.5 ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.3 పెరిగి రూ.8కి చేరుకుంది. హోల్‌సెల్ మార్కెట్లో రూ.7.50గా ఉండగా.. రిటైలర్లు రూ.8కి విక్రయిస్తున్నారు. ఇక నాటుకోడి గుడ్డు ధర రూ.15 పలుకుతోంది. ఇక వీటితో పాటు చికెన్ ధరలు కూడా అమాంతం పెరిగాయి. నెలలోనే రూ.100 మేర కేజీ చికెన్ ధర పెరిగింది. నెల క్రితం రూ.190 నుంచి రూ.200 మధ్య కేజీ చికెన్ ధర కొనసాగింది. ఈ నెల ప్రారంభంలో రూ.230 వరకు చేరుకోగా.. ఆదివారం నాటికి రూ.290కి చేరుకుంది. దీంతో నెల రోజుల్లో రూ.100 మేర చికెన్ ధర పెరిగినట్లయింది. పండుగల సీజన్ కావడంతో చికెన్‌కు ఫుల్ డిమాండ్ పెరగడం, డిమాండ్‌కు తగ్గట్లు కోళ్ల ఫామ్స్ నుంచి కోళ్లు రాకపోవడంతో ధరలు పెంచుతున్నారు.ఇక కోళ్లకు వేసే దాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. అలాగే ఇతర ఖర్చులు కూడా పెరగడంతో చికెన్ ధరలు పెంచాల్సి వస్తోందని యజమానులు చెబుతున్నారు. అసలే త్వరలో పండుగల సీజన్ వస్తుండటంతో చికెన్ ఎక్కువగా తింటూ ఉంటారు. ఈ సమయంలో రేట్లు పెరగడం సామాన్యులకు భారం కానుందని చెప్పవచ్చు. మరో నెల రోజుల పాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఆ తర్వాత ధరలు తగ్గే అవకాశం ఉంటుందని పౌల్ట్రీ ఎక్స్‌పర్ట్ చెబుతున్నారు.ప్రస్తుతం ఒక్క కోడిగుడ్డు రికార్డు స్థాయిలో రూ. 8కి చేరింది. ఇక హోల్‌సేల్ మార్కెట్లోనే ఒక్కో గుడ్డు ధర రూ.7.30 పలుకుతుండటం విశేషం. గతంలో ఒక ట్రే (30 గుడ్లు) రూ.160 నుంచి రూ.170 వరకు లభించేవి. కానీ, ప్రస్తుతం అది రూ.210 నుంచి రూ. 220కి చేరింది. కోడిగుడ్డు ధరలు ఈ స్థాయికి చేరుకోవడం పౌల్ట్రీ ఇండస్ట్రీ చరిత్రలోనే తొలిసారి అని చెబుతున్నారు. అయితే, ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ కు తగిన ఉత్పత్తి లేకపోవడమే. ఇక నాటు కోడి గుడ్ల విషయానికి వస్తే ఒక్కో గుడ్డు ధర రూ.15 వరకు పలుకుతోంది.గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోళ్ల ఫారాల నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో చాలా మంది పౌల్ట్రీ యాజమానులు ఈ రంగానికి దూరమవుతున్నారు. కోళ్లకు పెట్టే దాణా, మక్కలు, సోయా, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల చిన్న, మధ్యతరహా రైతులు కోళ్ల ఫారాలను మూసివేస్తున్న పరిస్థితి. గతంలో కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 20కోట్ల గుడ్లు నిల్వ ఉండేవని, ప్రస్తుతం ఆ నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరికొద్దిరోజులు కోడిగుడ్డు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. కోళ్ల దాణాపై సబ్సిడీ ఇవ్వడం లేదా ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ధరలు అదుపులోకి వచ్చే సూచనలు కనిపించడం లేదు.

# ఏపీలో కమలం సరికొత్త స్ట్రాటజీస్..!

**విశాఖపట్టణం :** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు..దేశం మొత్తం బీజేపీ పాలిత రాష్ట్రాలుగా ఉండాలనేది కమలనాథుల కల. ఈ ఎజెండాతోనే 2014లో మోదీ పీఎ అయినప్పటి నుంచి..అయితే సొంతంగా..లేకపోతే కూటమి పక్షాలతో కలిపి ఒక్కో రాష్ట్రంలో జెండా పాతుతూ వస్తోంది బీజేపీ. అయితే ఏపీకి వచ్చేసరికి బీజేపీ డిఫరెంట్ సినారియోను ఫేస్ చేస్తోంది.కూటమిలో భాగంగా ఉంది. కేంద్రంలో జనసేన, టీడీపీ మద్దతు కీలకమైంది. అయినా నవ్యాంధ్రలో సొంతంగా బలపడాలనే ఆకాంక్షను మాత్రం వదిలిపెట్టడం లేదు కమలం పార్టీ లీడర్లు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా అధికారం ఉండగానే పార్టీని బలోపేతం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారట. జాతీయ నాయకత్వం డైరెక్షన్స్ ప్రకారం అడుగులు ముందుకు వేస్తున్నారు ఏపీ బీజేపీ నేతలుగత ఎన్నికల్లో ఏపీలో బీజేపీ ఎనిమిది ఎమ్మెల్యే, మూడు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఇక ఒక ఎమ్మెల్సీ పదవితో పాటు కొన్ని నామినేటెడ్ పోస్టులను ఆ పార్టీకి కూటమి పొత్తులో దక్కాయి. అలాగే రెండు రాజ్యసభ సీట్లు సొంతం చేసుకుంది. అయితే బీజేపీకి దక్కిన సీట్లు, నామినేటెడ్ పదవులు..పొత్తు వల్లనే అన్నది కమలనాథులతో పాటు ప్రజలందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్.బీజేపీ 2014లో టీడీపీతో కలిసి 4 ఎంపీ, 4 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. 2019లో సింగిల్‌గా పోటీ చేసే సరికి ఓటు షేర్ ఒక్క శాతం కంటే పెద్దగా రాలేదు. 2024లో మళ్లీ పొత్తుతో కమలం మరోసారి సత్తా చాటింది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా..ఏపీలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయినా..ఏపీలో బీజేపీకి పట్టున్న ప్రాంతం ఏదంటే టక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. అర్బన్ ఏరియాల్లో బీజేపీ పట్ల జనం సానుభూతితో ఉండటం కామనే. కానీ రూరల్ ఏరియాలో మాత్రం అంతంత మాత్రమే. అయితే పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని మరింత పెంచుకునేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరమీదకు తెచ్చారు కమలనాథులు.బీజేపీ సీనియర్ నేత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించి.. విద్యావంతులను, పట్టణ ప్రాంత



వాసులను తమవైపు తిప్పుకోవాలని చూస్తోందట. దీంతో వాజ్ పేయ్ శత జయంతి పేరిట యాత్ర అనంతపురం నుంచి ప్రారంభమైంది. శ్రీకాకుళం నుంచి విజయనగరం, విశాఖ దాకా సాగనుంది. గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరులో కూడా ఈ యాత్ర నిర్వహించి 25న అమరావతిలో భారీ బహిరంగ సభతో ముగిస్తారట.వాజ్ పేయ్ పాలన, పనిలో పనిగా మోదీ అడ్మినిస్ట్రేషన్‌ను వివరిస్తూ జనం మద్దతు కూడగట్టే వ్యూహరచన చేస్తోందట బీజేపీ. దీనికి కేంద్రమంత్రులను బీజేపీకి చెందిన ఇతర రాష్ట్రాల సీఎంలను తీసుకొస్తున్నారు. అలాగే బీజేపీ నేషనల్ లీడర్లను కూడా ఏపీకి రప్పిస్తూ ఇప్పుడు మోదీ నాయకత్వంలో, అంతకు ముందు వాజ్ పేయ్ పాలనలో దేశానికి జరిగిన అభివృద్ధి ఏంటి.? తీసుకొచ్చిన సంస్కరణలేంటి.? అన్నదానిపై వివరించే ప్రయత్నం చేస్తున్నారుత్వరలో ఏపీలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ తనదైన పావులు కదుపుతూ..కార్యాచరణను రూపొందిస్తోందట. ఎక్కువ సీట్లను తాము తీసుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలపడితే అది 2029 ఎన్నికలకు ప్లస్ పాయింట్ అవుతుందని లెక్కలు వేసుకుంటుంది. అప్పుడు కనీసం 20 సీట్ల దాకా పొత్తులో భాగంగా గెలుస్తామనేది కమలనాథుల అంచనా అంటున్నారుదీనికి తోడు ఈ మధ్యే ఏపీ బీజేపీ ఎంపీల మీట్‌లో ప్రధాని మోదీ చేసిన దిశానిర్దేశం కూడా పనిచేస్తుందని అంటున్నారు. ఏపీలో వైసీపీపై ఎటాక్ స్టార్ట్ చేయాలని మోదీ సూచించినట్లు చెబుతున్నారు. దీంతో వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకోవాలనేది బీజేపీ స్కెచ్ అన్న టాక్ వినిపిస్తోంది. ఏపీలో బలపడేందుకు బీజేపీ వేస్తున్న మాస్టర్ ప్లాన్స్ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి

## వైసీపీలో కోల్డ్ వార్...

**కర్నూలు :** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి వైసీపీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అంతా తామేనని.. ముందుండి నడిచిన నేతలంతా సైలెంట్ అయిపోయారు. మాజీ మంత్రులు, కీలక పదవులు చేపట్టిన నేతలు..ఓడిపోగానే సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. చాలా నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లు కూడా లేని పరిస్థితి. ఇప్పుడిప్పుడే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించడం..ఇంచార్జ్‌లు యాక్టీవ్‌గా లేని నియోజకవర్గాల్లో మరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి డెసిషన్ తీసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్.ఈ క్రమంలో పార్టీ యాక్టివిటీ..ముందుండి నడిపించే నాయకులు లేక జిల్లాల్లో క్యాడర్ నిరాశలో ఉందన్నది వైసీపీ వర్గాల టాక్. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ క్యాడర్, లీడర్లు సైలెంట్ మోడ్‌లోనే ఉన్న పరిస్థితి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు..ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా అదే నియోజకవర్గంలో కంటిన్యూ అయ్యేందుకు మరికొందరు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీలో వర్గ విభేదాలు పీక్‌కు చేరాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ ఎంపీ బుట్టా రేణుక మరోవైపు యువ నాయకుడు రాజీవ్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కుతుంది. ఎవరికి వారు బల ప్రదర్శనలు చేయడం, పార్టీ లైనుకు భిన్నంగా పోటాపోటీగా కార్యక్రమాలు చేయడం చర్చకు దారితీస్తోంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసీపీలో విభేదాలు హీటెక్కాయి. బుట్టా రేణుక వర్గం ఒక కార్యక్రమం చేపట్టగా, రాజీవ్ రెడ్డి వర్గం మరోలా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నాయి. పార్టీ నేతలంతా కలిసి కోటి సంతకాలు సేకరణ పూర్తి చేయాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలోనూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. ఇతర చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఎమ్మిగనూరులో మాత్రం బుట్టా రేణుక వర్సెస్ రాజీవ్ రెడ్డి వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయింది.బలమైన రెడ్డి సామాజిక వర్గం అంతా తనవైపే ఉందని రాజీవ్ రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా జగన్ చెప్పిందే తాను చేస్తున్నానని బుట్టా రేణుక వాదిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ విభేదాలు పెట్టుకొని పార్టీలో చీలికలు తెస్తున్నారని క్యాడర్ రగిలిపోతోందట. ఎవరి తరఫున మాట్లాడితే ఎవరికీ కోపం వస్తుందో..ఏ నేతకు మద్దతు తెలిపితే ఎవరికి కోసం వస్తుందోనన్న డైలమా కార్యకర్తల్లో నెలకొందట. ఇటు బుట్టా, అటు రాజీవ్‌రెడ్డి వర్గాలు ఆర్థికంగా బలంగా ఉండడం, రెండు వర్గాలకు అంతో ఇంతో ప్రజాబలం ఉండటంతో ఎవరినీ కాదనలేని పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉందట. ఎమ్మిగనూరులో పరిణామాలను పార్టీ అధిష్టానం సీరియస్ తీసుకోకపోవడానికి ఇదే కారణమంటున్నారు. టికెట్ ఫైటే కాదు..ప్రజల్లోకివెళ్లేప్పుడు కూడా ఎవరికి వారుగా వెళ్లడం ఎవరికి వారుగా కార్యక్రమాలు

## సరికొత్తగా 'పల్లెవెలుగు'

-మొదటిపేజీ తరువాయి
ఆమోదం తెలిపారు. 8 ఏళ్లకు పైబడిన పాత బస్సులను కూడా ఈవీలుగా మార్చాలని నిర్దేశించారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, గోదావరి జిల్లాల్లో ముందుగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. ఇందుకు సంబంధించిన టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకం వల్ల పెరిగిన ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు కొత్త బస్సులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం కోర్సులు

-మొదటిపేజీ తరువాయి
మద్రాస్ ప్రతినిధులు.. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రతిపాదనలను సీఎంకు వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు దశల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తమ యాక్షన్ ప్లాన్‌ను సమర్పించారు. ఈ ప్రతిపాదనలను సమీక్షించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. "ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా ఆధునిక టెక్నాలజీ అందుబాటులో ఉండాలి. ముఖ్యంగా 7, 8, 9 తరగతుల విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీపై అవగాహన కల్పించాలి. ఇందుకోసం అవసరమైన కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి" అని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2026 జనవరి నెలాఖరు నాటికి క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాలు అందించేలా పాఠ్యాంశాలను సిద్ధం చేయాలన్నారు. సుమారు 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు ఈ నూతన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్' వేదికను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2026 జనవరి నెలాఖరులో 'స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్' నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ ఇన్నోవేషన్లను ప్రదర్శించే అవకాశం కల్పించనున్నారు. ఇదే సమావేశంలో రాష్ట్రంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా సీఎం సమీక్షించారు. ఈ భేటీలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిపిపి విధానంతోనే మెడికల్ కాలేజీలు, హాస్పటల్స్ అభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి
శివనాథ్ అన్నారు. సిద్దార్థ ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థినులకు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్లకు నిర్మించిన హాస్టల్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన రాష్ట్ర ఆరోగ్య , వైద్య శాఖ మంత్రి కె.సత్య కుమార్ యాదవ్ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ , యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ లక్ష్మీశా ఈ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం హాస్టల్ మొత్తం తిరిగి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ హాస్టల్ భవన నిర్మాణానికి 2017 లో రూ.21 కోట్ల నిధులతో శంకుస్థాపన జరిగి పనులు ప్రారంభం కాగా, 2019 తర్వాత గత ప్రభుత్వం ఈ భవన నిర్మాణానికి నిధులతో పాటు, పనులు కూడా నిలిపివేసిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మిగిలిన నిధులు విడుదల చేయటంతో ఈ నిర్మాణ పనులు పూర్తై చక్కటి మౌళిక సదుపాయాలతో హాస్టల్ భవనం అందుబాటులోకి రావటం జరిగిందన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా పనిచేయటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.

ఈ హాస్టల్ భవనం నిర్మించుకోవటానికి పదేళ్ల సమయం పట్టిందని, అభివృద్ధి విషయంలో ఇలాంటి జాప్యం వుండకూడదనే ఉద్దేశ్యంతోనే పీపీపీ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ రూపకల్పన చేయటం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ విద్యార్థులకు చక్కటి హాస్పటల్ ఇవ్వటంతో పాటు నాణ్యమైన వైద్య విద్యను అందించేందుకు పీపీపీ మోడల్ విధానం తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ విధానంలో గవర్నమెంట్ కు 50 శాతం కోటా వుంటుందని , రిజర్వేషన్ లో ఎలాంటి మార్పులేదని, అన్నింటికంటే ముఖ్యంగా 70 శాతం ఆయుష్మాన్ భరత్ పేషంట్స్ బెడ్స్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అంతే కాదు ఈ విధానంలో రెండు సంవత్సరాల కాలంలో చక్కటి సదుపాయాలతో మెడికల్ కాలేజ్ ను నిర్మించాల్సి వుంటుందని వివరించారు.

గత ప్రభుత్వం రూ.8500 కోట్లతో నాలుగేళ్లలో 17 కాలేజీలు నిర్మిస్తామని రూ.1000 కోట్లు ఖర్చు చేయగా, చాలా మెడికల్ కాలేజీల్లో రాయి కూడా వేయలేదన్నారు. ఇదే రీతిన వెళితే ఆ 17 కాలేజీలు నిర్మించాలంటే 18 ఏళ్లు పడుతుందంటూ ఎద్దేవా చేశారు. పేద విద్యార్థులు ఎక్కవ మంది వైద్య విద్యను అభ్యసించాలన్న, త్వరగా మెడికల్ కాలేజీలు, హాస్పటల్స్ నిర్మాణం జరగాలన్న పీపీపీ విధానంతోనే జరుగుతుందని వెల్లడించారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ భారతదేశం లో తొలి మెడికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావుకి చెందుతుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో పూర్తి స్థాయి లో కాన్సర్ విభాగం ఏర్పాటు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ కళాశాల వసతిగృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారన్నారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమంటూ మండిపడ్డారు. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి రూ. 5 కోట్లు ఇవ్వని జగన్ కి పీపీపీ విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.ఎమ్.ఈ వెంకటేష్ , సూపరిటెండెంట్ వెంకటేశ్వర రావు లతో పాటు వైద్య కళాశాల సిబ్బంది, మెడికల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల్లో ఆనందం లేదెందుకంటే

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ ఎన్నికల హీట్ మొదలయింది. వచ్చే ఏడాది నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. అందులో వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతుంది. టీడీపీకి చెందిన సానా సతీష్ తో పాటు వైసీపికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు పరిమళ్ నత్వానీ పదవీ కాలం పూర్తి కావస్తుంది. అయితే ఇదే ఇప్పుడు టీడీపీ అధిష్టానినకి తలనొప్పిగా మారింది. టీడీపీకి చెందిన సానా సతీష్ కు మరోసారి రెన్యువల్ చేయాల్సి ఉంటుంది. ఆయన పూర్తి కాలం పదవిలో లేకపోవడంతో మరొక అవకాశం ఇవ్వాలని ఇప్పటికే నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆ ఒక్కటీ మాత్రం సానా సతీష్ కు తిరిగి దక్కనుంది.ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఖచ్చితంగా కూటమి గెలుచుకుంటుంది. అందుకే ఈ సారి ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉందని సమాచారం. ఇక మిగిలేది మూడు మాత్రమే. ఈ మూడింటిలో టీడీపీకి దక్కేది ఒక్కటేనని తెలుస్తోంది. ఎందుకంటే పరిమళ్ నత్వానీ స్థానంలో బీజేపీ నేత ఒకరిని పోటీకి దింపేందుకు ఇప్పటికే ఒప్పందం కుదిరినట్లు సమాచారం. రాష్ట్రంలో బీజేపీ నేతకు ఈ అవకాశం ఇస్తారా? లేక జాతీయ స్థాయిలో మరొకరికి ఇస్తారా? అన్నది మత్రం తేలకపోయినా మూడింటిలో ఒక్కటి మాత్రం కమలం ఖాతాలో పడుతుంది. చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఢిల్లీ పర్యటనలో వచ్చే ఏడాది ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో మిత్రపక్షమైన బీజేపీకి ఇస్తామని చెప్పి వచ్చినట్లు కూడా హస్తిన నుంచి వినిపిస్తున్న టాక్.ఇక మరొకటి జనసేనకు ఖచ్చితంగా ఈ సారి రాజ్యసభ అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో అవకాశం కలగలేదు. అయితే ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఒకటి ఇస్తామని చంద్రబాబు పవన్ కల్యాణ్ కు ఎప్పుడో మాట ఇచ్చినట్లు అంటున్నారు. జనసేన నుంచి అభ్యర్థి ముందుగానే ఖరారయినట్లు తెలుస్తోంది. లింగమనేని రమేష్ ను జనసేన నుంచి పోటీ చేయించి రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు. చంద్రబాబు కూడా ఇందుకు అంగీకరించడంతో అది జనసేన ఖాతాలో పడినట్లే మిగిలిన ఒక్క సీటు కోసం పార్టీలో తీవ్రమైన పోటీ ఉంది. అనేక మంది ఆశావహులున్నారు. అయితే చంద్రబాబు చివరికి ఎవరి పేరును నిర్ణయిస్తారన్నది మాత్రం ఉత్కంఠ రేపుతుంది.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్ళు






## పేదల పక్షాన అలుపెరిగిన పోరాటం చేసేది కమ్యూనిస్టులే..

### -సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం

**పోరుమామిళ్ల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)**భారతదేశ రాజకీయాలలో సిపిఐ పార్టీ వందేళ్ల త్యాగాల, పోరాటాల ప్రజాప్రస్థానం గర్వించదగినదని, పేదల పక్షాన అలుపెరిగిన పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే అని, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని ఎన్డీఏ ప్రభుత్వం నీరు గారుస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు.సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవాల సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని తిరుపతి రెడ్డి కాలనీ లోని పార్టీ కార్యాలయం ఆవరణంలో కేశవ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడు తూ 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ పార్టీ ఆవిర్భవించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నా రు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు మాత్రమేనన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణ పాయంగా అర్పించారన్నారు.ఈ పోరాటంలో పాల్గొన్న వారందరూ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింప బడ్డారన్నారు.సిపిఐ పేదల భూముల కోసం,భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు. బ్యాంకుల జాతీయకరణ రాజ భరణాలు రద్దు భూ సంస్కరణ చట్టం సాధించిందన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు పైబడి సాగు భూమిని ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని అదే సమయంలో ఈ వందేళ్ళ ల్లో 4 లక్షల మంది కామ్రేడ్లు దేశ ప్రజల కోసం ఉద్యమాలలో ఊపిరి వదిలినట్లు వారు పేర్కొన్నారు. ఇంతటి ఘనమైన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకి తప్ప ఏ పార్టీకి లేదన్నారు.దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ సంపదనంతా అంబానీ, ఆదాని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శిం చారు.కమ్యూనిస్టుల సహకారంతో యుపిఏ వన్ ప్రభుత్వంలో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్ర ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్నదనీ మండిపడ్డారు. దేశ స్వాత ంత్ర ఉద్యమంలో పాల్గొనని ఆర్ఎస్ఎస్ కనుసనల్లో ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్రోద్యమ పితామహుడు మహాత్మా గాం ధీ పేరును సంక్షేమ పథకాలకు తీసేస్తూ దేశ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నీరుగారుస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో కులం పేరుతో భాష పేరుతో భావం పేరుతో దేశ నాయకుల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు.రాష్ట్ర విభజన హామీలను, నిధుల కేటాయి ంపులను, సెయిల్ ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం మోకాలడ్డడం రాష్ట్రంలోని ప్రభుత్వాలు వంత పాడటం దారుణమన్నారు. రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ రోజురోజుకు ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా మారిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ ప్రజా ప్రస్థానం స్ఫూర్తితో పాలకులనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు ప్రజలు సమాయత్తం కావాలన్నారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే 11 సంవత్సరాల తిరుపతి రెడ్డి కాలనీలో నివాసం ఉన్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమ య్యారని వారు అన్నారు ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు పేదల పక్షాన నిలబడి తిరుపతి కాలనీవాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేలు, పివి రమణ, సిపిఐ పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, నాగేష్, నరసింహ, జాకోబ్, సునీల్, సఫా, పిరయ్య, షాహిదా, ప్రసాదు, సనమాల చెన్నయ్య,, శాఖ కార్యదర్శి, ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ సందర్భంగా నారా లోకేష్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ



**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని బళ్ళారి రోడ్డు నందు గల కల్వరి టెంపుల్ చర్చి నందు క్రిస్మస్ పండగ పురస్కరించుకొని నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి హాజరై 300 మంది పేదలకు ఉచితంగా చీరలను పంపిణీ చేయడం జరిగినది. నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నా రని మరియు రాష్ట్రంలో 8427 పాస్టర్లకు గౌరవ వేతనం అంది స్తున్నారని తెలియజేశారు. అనంతరం డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రైస్తవు లకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలియజే శారు. గుంతకల్లు మండలం టిడిపి కన్వీనర్ రామన్న చౌదరి మాట్లాడుతూ పేదలకు చీరల ను పంచడం చాలా అభినంద నీయం అని అన్నారు. ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులకు నారా లోకేష్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మస్తానప్ప,సీనియర్ టిడిపి నాయకులు అంజి, దబ్బర నారాయణ,కౌన్సిలర్లు సుధాకర్, కృపాకర్, ఆంజనే యులు, రవి, భాస్కర్, కేశప్ప, విద్యారాణి, మస్తాన్ మెహరు న్నిసా బేగం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామలింగ, టిడిపి నాయకులు కదిరప్ప, శ్రీరాము లు మద్దిలేటి, బాబురావు, పట్టణ పాస్టర్ల సంఘం సెక్రటరీ కేఎన్ జైపాల్, ట్రెజరర్ ఆందో ని, సీనియర్ పాస్టర్లు రోబెన్ ఎం సి కుమార్,క్రాంతి కుమార్, దాసరి సురేష్ టిడిపి మహిళా నాయకులు రత్న , ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ భగవంతప్ప, రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఓ.రామాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటారెడ్డిపల్లి గ్రామ సచివాలయం-4 ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో సూర్యనారాయణ.




**కంబదూరు డిసెంబర్:23(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండలం లోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయం -4 ను స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయపాలన పాటిస్తూ ,విధులను సక్రమంగా నిర్వర్తించి, ప్రజలకు సేవలను అందించాలని ఆయన అన్నారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిట చేరుట కోసం , ప్రభుత్వం నిర్దేశించిన పలు సర్వే కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఆయన అన్నారు.

## ముస్తాబుకు సిద్ధమవుతున్న నీలకంటేశ్వర స్వామి రథోత్సవం

### శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సంబరం ప్రారంభం





**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** జనవరి 5న జరగబోయే శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి మహా రథోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు, పూజారులు ఆలయ కమిటీ సభ్యులు రథం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు.మహా రథాన్ని బయటికి తెచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జనవరి 5న జరగనున్న శ్రీ నీలకంటేశ్వర రథోత్సము ఎమ్మిగనూరులో శ్రీ నీలకుకు జాతర మాసాంతం సంబరం ఈరోజు నుండే ప్రారంభం నీలకంటేశ్వర స్వామి ఈ పేరు వింటేనే లక్షలాది జనం పులకించిపోతారు.శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతక రానే వచ్చింది. ఇంకేముంది ఎమ్మిగనూరు ప్రాంతం జనసంద్రంగా మారింది. భక్తి సారపత్యంతో మునిగి తేలుతోంది. ఎమ్మిగనూరు శ్రీ వెంకటేశ్వర జాతర ఉత్సవం అంటే మాసాంతం వరకు సంబరమే సంబరు ఉత్సవానికి నెలరోజుల ముందు ఉత్సవం తర్వాత నెలరోజులు యువతను ఉత్సాహమనే క్రీడల సంబరాలు. రైతన్నలకు అహ్లాదం అందించే వృషభరాజుల బల ప్రదర్శన మొదలైన ఆట పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలన్ని వంశపారంపర్య ధర్మకర్త ఎద్దులు ఇంటి మాని నాగరాజు నీల మురళీధర్, వంశస్థులు మాచాని శివశంకర్,జగదీష్, శ్రీకాంత్, పవన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చంద్రమౌళి, సోమేశ్, ఎంబి రాజు, ఎంబి మహేష్, రవితేజ, తిమ్మప్ప సరళ సురేష్, మిన్నప్ప, మేటి దారులు సలవాజీలు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర నియోజకవర్గం బులసముద్రం లో గ్రామదేవర కార్యక్రమంకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం బులసముద్రం గ్రామం లో ఏకిల పురుషోత్తం,మరియు ఏకిల జయమ్మ లెట్ గాలిమిషిన్ మంజునాథ్ గార్ల ఆహ్వానం మేరకు గ్రామ దేవత మారెమ్మ దేవర సందర్భంగా వెళ్ళి వారి విందు స్వీకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప శ్రీనివాస్ నాయుడు.ఈ కార్యక్రమం లో మడకశిర నియోజకవర్గం వైసీపీ నాయకులు గుర్తు పట్టి బాగా పకరించిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## పొలం బాట పట్టిన తుగ్గలి సాధనా విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు

### ఘనంగా జాతీయ రైతు దినోత్సవం







**తుగ్గలి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**తుగ్గలి మండల కేంద్రంలోని స్థానిక సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం పొలం బాట పట్టారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా తుగ్గలి గ్రామం సమీపంలోనే అరటి తోటను మరియు పచ్చిమిరప తోటను మరియు సెనగ పంటలను వెళ్లి ప్రతి ఒక్క రైతు ప్రత్యేకంగా ఆ పంటను ఎలా పండిస్తారు దాని గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది. రైతుల పడుతున్న కష్టాలను ఫీల్డ్ వర్క్ కు వెళ్లి విద్యార్థిని విద్యార్థుల చేత చేయించడం జరిగింది తోటలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రైతులతో వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు, వివిధ పంటల గురించి, పంటల మార్పిడి గురించి, ఎరువుల వాడకం, తదితర అంశాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం యొక్క ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి జ్ఞాపకార్థం ఈ రోజును జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలిపారు. రైతులేనిదే రాజ్యంలేదని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికి ఆహారంగా వస్తున్నాయని, దేశానికి రైతు వెన్నుముఖ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అగ్రికల్చర్ కమిషనర్ శ్రీ విజయ సునీత (ఐఏఎస్) గారిని బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ మర్యాదపూర్వకంగా కలిశారు



**పోరుమామిళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**అగ్రికల్చర్ కమీషనర్ శ్రీ విజయ సునీత (ఐఏఎస్) గారిని కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ కి సంబందించిన అభిరుద్ధి పనులు పైన మరియు రైతులకు సంబందించిన విషయాలపైనా , పోరుమామిళ్ల ఉప మార్కెట్ యార్డ్ కి సంబందించి పూర్తీ చేయాల్సిన పనులు గురించి వివరించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజ గారు.

## పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమంలో నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు అందజేత




**డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోపూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు కదిరికోట శాలేమ్, సింగనేటి నరసన్న లు సామాజిక సేవా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందర్భంలో అనాథలు, దిక్కులేని వారు, వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు, బియ్యము, బ్యాళ్ళు, మంచి నూనె మొదలగున్నవి అందజేశారు. వారు మాట్లాడుతు క్రీస్తు చూపిన మార్గంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న మాటలు గుర్తు చేసుకుంటూ మన దగ్గర ఉన్నది కొంత సహాయం బీదలకు, దిక్కులేని వారికి, విధవ రాండ్రులకు సహాయం అందించినప్పుడే ఈ లోకమాలీన్యము తనకు అంటకుండా తన్నుతాను కాపాడుకుంటాడని చెప్పిన ఈ గొప్ప మాటను బట్టి ఎంతోమంది క్రైస్తవ మిషనరీలు ఈ భారత దేశంలో విద్యా, వైద్యం, న్యాయం అందించారని గుర్తు చేసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు జెపినాగప్ప, అశోక్ చక్రవర్తి, పూజారి, మోహన్, రామాంజనేయులు, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## 2026 జనవరి 03 న ముగ్గుల పోటీల కార్యక్రమం



**చాగలమర్రి డిసెంబర్ 23 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి లోని శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు 2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా జనవరి మూడవ తేదీన ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పొన్నంపల్లి మల్లికార్జున తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలో కార్యక్రమంలో అదే పాఠశాలలో విద్య ను అభ్యసిస్తున్న పిల్లల కుటుంబీకులు మాత్రమే పాల్గొనాలని, ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఈనెల 27వ తేదీ వరకు వారి పేర్లను 50/- చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని వివరాల కోసం 7794875606, 8008444026, 9642918421ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 2000 రూపాయలు, రెండవ బహుమతిగా 1000 రూపాయలు, మూడో బహుమతిగా 700 రూపాయలు నాలుగవ బహుమతి నుంచి పదవ బహుమతి వరకు గెలుపొందిన వారికి చీరలు అందజేయడం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం వారు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా ముగిసిన గణిత ప్రతిభా అన్వేషణ



**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్):** విద్యార్థులలో గణితంపై భయాన్ని పోగొట్టి, వారిలోని తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఐకాన్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఐకాన్ గణిత బాల టాలెంట్ టెస్ట్' దిగ్విజయంగా ముగిసింది. నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్లోరీ హదస్స 'ఐకాన్ గణిత బాల' విజేతగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సాయి పరమేశ్వర విద్యాసంస్థల అధినేత నాగేశ్వర్ రెడ్డి, మైలవరం హైస్కూల్ హెచ్.ఎం భాస్కర్ రెడ్డి, వేపరాల హెచ్.ఎం బాలయ్య, మరియు ఉప్పలపాడు %ఖీూజ% హెచ్.ఎం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గణితం అనేది కేవలం అంకెలకు సంబంధించింది కాదు, అది మన నిత్యజీవితంలో ప్రతి అడుగులోనూ ఉంటుంది."ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచి, భవిష్యత్తులో వారు ఎదుర్కోబోయే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు పునాదిగా నిలుస్తాయి."గణిత శాస్త్రం పట్ల విద్యార్థులు భయం వీడి, ఇష్టంతో చదివితే అద్భుతాలు సృష్టించవచ్చని వారు సూచించారు.ఈ సందర్భంగా ఐకాన్ ఎడ్యుకేషనల్ అకాడమీ కోఆర్డినేటర్ పొన్నతోట రాజు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 20 పాఠశాలల నుండి సుమారు 900 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న 'గణిత మేధస్సు'ను వెలికితీసేందుకే ఈ వేదికను కల్పించామని ఆయన పేర్కొన్నారు.స్కూల్, మండల మరియు నియోజకవర్గ స్థాయిలో రాణించిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ముగింపు వేడుకలో చిన్నారులందరూ ఎంతో ఉత్సాహంగా, గెలుపు స్ఫూర్తితో కనిపించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని రైతు కూలి సంఘం నాయకులు తాసిల్దార్ కు వినతి



**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాని వ్యతిరేకిస్తూ పాత పద్ధతిలోనే ఈ పథకాన్ని కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ రమాదేవి కి వినతి పత్రం ఇచ్చారు. రామాంజనే యులు మాట్లాడుతూ ఒక సంవత్సరంలో పేట ప్రజలకు వరంగా,రైతులకు అన్ని వర్గాల ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఆమె పథకం కేంద్రం తీసుకు వచ్చింద ని, ఈ పథకానికి కేంద్రం నుండి 90 శాతం నిధులు ఇచ్చేవారు, ఇప్పుడున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దుచేసి పార్లమెంటులో మోజువాని ఓటుతో జి రామ్ జి పేరు మీద చట్టాన్ని తీసుకు వచ్చి పేదలకు అన్యాయం జరిగే విధంగా, రాబోయే కాలంలో ఈ చట్టాన్ని పూర్తిగా తీసివేయాలను కుట్ర పన్నిందని కేంద్ర 60 శాతం రాష్ట్రాలు 40 శాతం ఇవ్వాలని రాష్ట్ర ల మీద బలవంతంగా దిద్దుతున్నది. 2004లో చెప్పినటువంటి చట్టం అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంది కాబట్టి ఆ చట్టాన్ని కొనసాగించాలని, కొత్తగా తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దుశలవారుగా ఉద్యమాలు చేపడుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ సభ్యులు జక్కన్న,కళావతి, లక్ష్మయ్య, చిన్న పుల్లన్న, నరసింహులు, శాంతమ్మ,రమాదేవి, జ్యోతి, మస్తానమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూటీఫ్ పాలకొల్లు పట్టణ శాఖ నూతన కార్యదర్శివర్గం

- ఏకగ్రీవ ఎన్నికపై హర్షం
- అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం వి ఆర్ ఎస్ సి హెచ్. శ్రీనివాసరావు, కే. త్రినాధ్





**ప్రజా జ్యోతి, పాలకొల్లు, డిసెంబర్ 23:** పాలకొల్లు పట్టణ యూటీఎఫ్ నూతన కార్యదర్శి వర్గ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ట్రెజరర్ పీ క్రాంతి కుమార్ సమక్షంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా కె త్రినాథ్ అధ్యక్షునిగా ఎం వి ఎస్ ఆర్ సి హెచ్ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని పూర్తి సమయాన్ని విద్యార్థులకు కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని సూచించగా అధ్యక్షుడు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకంపై నిర్లక్ష్యం తగదు

**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్) :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఉపాధి హామీ స్కీమును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జమ్మలమడుగు సిపిఎం పార్టీ కమిటీ నాయకులు నిరసన తెలిపారు. జమ్మల మడుగు సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు దాసరి విజయ్. ఏ వినయ్ కుమార్. మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం దోపిడి వర్గాలకు కొమ్ముగాస్తు శ్రామిక కార్మికులకు, కర్షకులకు తీరని అన్యాయం చేస్తుంది. ఒక రాష్ట్రానికే పరిమితమైన ఉపాధి హామీ పథకాన్ని. దేశంలో ఉన్న కార్మిక వర్గానికి అంతా అమలయేలా చేయాలని ,కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాలతో 2006 సంవత్సరంలో దేశమంతా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరుతో, ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా అమలయ్యేలా అప్పటి ప్రభుత్వం చట్టం చేశారు.ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తల లేని మండ్యంలా తయారుచేసి, ఉపాధి కూలీల నడ్డి విరుస్తుందన్నారు. కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి స్కీం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైన మోయలేని భారం పడుతుంది కాబట్టి తక్షణమే ఈ కూటమి ప్రభుత్వం మేల్కొని, మా రాష్ట్రంలో ఈ స్కీమును అమలు చేయమని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయాలని,సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది . కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఉపాధి స్కీమును ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే ఉపాధి కూలీలు లేకుండానే , యంత్రాలతో పనులు చేయించి కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకునే అవకాశం ఉంది కనుక వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి స్కీమును వ్యతిరేకించి, ప్రభుత్వాలు ప్రజల వైపు ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, బషీర్, చందు, అరుణ్ పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై నాకాబంది వాహన తనిఖీ నిర్వహించిన ఆత్మకూరు ఎస్సై జిలాని





### స్పీడ్ గన్ తో ప్రత్యేక వాహన తనిఖీ

**ఆత్మకూరు డిసెంబర్ 23,ప్రజా జ్యోతి న్యూస్:** ఆత్మకూరు పట్టణ సమీపంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని గుర్తించే ప్రత్యేక స్పీడ్ గన్ తో వాహన తనిఖీలు నిర్వహించిన ఆత్మకూరు ఎస్సై జిలాని మరియు వారి సిబ్బంది.జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఐపిఎస్ గారి ఆదేశాలతో తమ డిఎస్పి కె.వేణుగోపాల్, సిఐ జి.గంగాధర్ గారి సూచనలతో నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ప్రత్యేక నాకాబంది వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై జిలాని తెలిపారు.ఈ యంత్రం ద్వారా వాహనం ప్రయాణించే వేగాన్ని గుర్తించి వారిపై జరిమానా విధించడం మరియు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.వీటితోపాటు వాహనాలకు సరైన పత్రాలు లేకున్నాను ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై కేసుల నమోదు చేస్తున్నట్టు వారు తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన పత్రాలను వాహనంతో పాటు ఉంచుకోవాలని మోటార్ వెహికల్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వీరితో పాటు హెడ్ కానిస్టేబుల్ జేమ్స్, స్టేషన్ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జూడో క్రీడాకారులు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లా జూడో పోటీలలో అనంతపురం జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా కైవసం చేసుకుంది. ఈ గొప్ప విజయం సాధించిన సందర్భంగా అనంతపురం జిల్లా జూడో క్రీడాకారులు జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీ ఓ. ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పోటీలలో అనంతపురం జిల్లా నుంచి పాల్గొన్న క్రీడాకారులు వివిధ బరువు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.

Junior Boys:
పి. అర్జున్ – 90 కేజీలు
గోవర్ధన్ – 81 కేజీలు
యువరాజ్ – 55 కేజీలు

Junior Girls:
వెన్నెల – 57 కేజీలు
సాయి హర్షిత – 78 కేజీలు

Cadet Boys:
సంతోష్ – 60 కేజీలు
సాయి హర్షిత – 70 కేజీలు
యువరాజ్ – 50 కేజీలు

కఠినమైన పోటీ వాతావర ణం లోనూ శాస్త్రీయ శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదలతో ఆటలాడి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారని క్రీడా వర్గాలు ప్రశంసించాయి. జట్టు విజయానికి కోచ్‌లు అందించిన నిరంతర శిక్షణతో పాటు జిల్లా జూడో అసోసియేషన్ అధికారుల మార్గనిర్దేశం కీలకంగా నిలిచిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో అనంతపురం జిల్లాలో జూడో క్రీడపై యువతలో ఆసక్తి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో DSDO మంజుల మేడం, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి డీఎస్ఎ కోచ్ అలీ , అనం తపురం జిల్లా జూడో అసోసియేషన్ సెక్రెటరీ సాకే గోవిందు, సీనియర్ క్రీడాకారిణి పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహొత్సవ ఆహ్వాన పత్రాన్ని ఎమ్మెల్యే వసంతకు అందజేసిన ఉరుసు కమిటీ సభ్యులు

**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు కొండపల్లిలో ఈ నెల 29, 30, 31 తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మ కంగా జరిగే కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహొత్సవ ఆహ్వాన పత్రాన్ని ఉరుసు కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలోఅందజేశారు.ఈ సందర్భంగానే గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని ఉరుసు మహొత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కలిశారు.ఇస్లాం సంప్రదాయ ప్రకారం శాలువాతో స త్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు మహొత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి తగు చర్యలు చేపడ తామన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో అంతా మంచి జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రైతు దినోత్సవం కిసాన్ సమ్మాన్ దివాస్ ఘనంగా జరుపుకున్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి

**ఎమ్మిగనూరు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ): మండల** పరిధిలోని కృషి విజ్ఞాన్ కేంద్రం (కెవికె), బనవాసి వద్ద మంగళవారం జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ సమ్మాన్ దివాస్) సందర్భంగా ఏర్పాటు చేసిన సభకి 250 మంది రైతులు హాజరు కావడం జరిగింది. ఈ సభలో 'విక్సిత్ భారత్–రోజ్గార్ & ఆజీవికా మిషన్ (గ్రామీణ) బిల్, 2025'పై అవగాహన కలిపించారు. కెవికె బనవాసి మరియు మారి ఎన్‌జీఓ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కెవికె కార్యక్రమ సమన్వయకర్త , కెవికె శాస్త్రవేత్తలు మరియు ఝాన్సీ మారి ఎన్‌జీఓ ప్రతినిధులు, పీయూ మేనేజర్, కొడుమూరు పాల్గొన్నారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. కె. రాఘవేంద్ర చౌదరి, కెవికె బనవాసి ప్రొగ్రమ్ కోఆర్డినేటర్, డిసెంబర్ 23ను మాజీ ప్రధాని చౌధరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటం అని తెలిపారు అలాగే విక్సిత్ భారత్–రామ్ బిల్‌లోని కీలక అంశాలు, గ్రామీణ ఉపాధికి దోహదపడతాయని వివరించారు మరియు ప్రత్తి పంటలో వచ్చే సమస్యలు, వాటి పరిష్కారాలు తెలిపారు. కెవికె శాస్త్రవేత్తలు డా. ఎం. నిరంజన్ రెడ్డి, – కోళ్ళు, మేకలు, పశువుల పెంపకం లాభదాయకమని తెలిపారు మరియు వాటికీ వచ్చే వ్యాధిలు మరియు వాటి నిర్వహణ పరిష్కారాలు పంచుకున్నారు. డా. టి. శ్రీ చందన, రైతు ఉత్పాదక సంస్థలు (ఎఫ్‌పిఓలు) ఏర్పాటు, మార్కెట్ అవకాశాలు, ఆర్థిక సహాయం గురించి వివరించారు. డా. వై. మౌనిక, మిర్చి పంటలో వ్యాధి నిర్వహణ పద్ధతులు ప్రాతిపదికైన పరిష్కారాలు సూచించారు. ఝాన్సీ, మారి పీయూ మేనేజర్ మారి సంస్థ యొక్క కార్యక్రమాలు, రైతులకి అందుబాటులో ఉన్న సబ్సిడీలు మరియు పథకాలు వివరించారు. చివరిగా పంట నిర్వహణ సంబంధిత రైతుల సందేహాల పరిష్కారం మరియు కెవికె బనవాసి పరిధిలో ఉన్న ప్రగతిశీల రైతులకు సత్కారం చేశారు.



# సరికొత్త ఆలోచనలతో నుడాకు ప్రత్యేక గుర్తింపు ఒక బ్రాండ్ ఇమేజ్‌గా నుడా ఎదగాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**డిసెంబర్ 23 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** జిల్లాలో నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా)కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా సరికొత్త ఆలోచనలతో, వినూత్నంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నుడా అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెంలో గల నుడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తొలిసారిగా నుడా కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్‌కు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు అంశాలపై కమిటీ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నుడా పరిధి వేగంగా విస్తరిస్తోందని, నుడా పరిధిలో అనేక పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో గృహ సముదాయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, మాల్స్ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయని చెప్పారు. ఈ మొత్తం అభివృద్ధి ప్రక్రియలో నుడా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందేలా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను నుడా చేపట్టాలని సూచించారు. ఎంఐజి హౌసింగ్ ప్రాజెక్టులతో పాటు పెద్ద నగరాల్లో ఉన్న వండర్‌లా, వాటర్ పార్కులు, అడ్వెంచర్ పార్కులు వంటి వినోదాత్మక ప్రాజెక్టులను అభివృద్ధి చేసి నుడా అంటే ప్రజల్లో ఒక బ్రాండ్ ఇమేజ్ ఏర్పడేలా సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులను పిపిపి (PPP) పద్ధతిలో చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, తాను రెండోసారి నుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టానని, చిరకాలం నిలిచిపోయే అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే తన ఆశయమని తెలిపారు. ఇందుకు కలెక్టర్ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు, నెల్లూరు రింగ్ రోడ్డు ఏర్పాటుకు సహకారం అందించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. నుడా పరిధిలో కొన్ని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, కొన్ని చోట్ల భూ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నెల్లూరు రింగ్ రోడ్డు డిజైన్లు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మరో సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సమస్యలను వెంటనే పరిష్కరించి నుడాకు అప్పగించాలని నుడా వైస్ చైర్మన్‌ను ఆదేశించారు. నుడా అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నుడా కార్యదర్శి అల్లంపాటి పెంచల్‌రెడ్డి, ప్లానింగ్ అధికారులు హిమబిందు, కాలేషా, ఏవోలు హేమలత, ఈశ్వర్‌రాజు, ఈఈ చంద్రయ్య, విద్యుత్ శాఖ ఎస్‌ఈ రాఘవేంద్రన్, టూరిజం అధికారి ఉషశ్రీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# వాటర్ ట్యాంకులను ప్రారంభించు తాగునీటిని విడుదల చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి

**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు తాగనీటి రిజర్వాయర్ ద్వారా గతంలో టిడిపి ప్రభుత్వం అమృత్ 1 పథకం ఫేస్ టు లో 2017 మేలో నెలలో 10 కోట్ల 98 లక్షల నిధులు మంజూరు చేసి నేడు కూటమి ప్రభుత్వం లో నీటిని విడుదల చేయడం జరిగిందని గుంతకల్లు టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా పట్టణంలో అభివృద్ధి చెందుతున్న అవసరాల దృష్టిలో ఉంచుకుని గౌతమి నగర్ మరియు బాయ్స్ హై స్కూల్ ప్రాంతాల్లో ఒక్కొక్కటి ఐదు లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు కొత్త ఈ ఎల్ ఎస్ ఆర్ లు నిర్మించబడ్డా యి. ఈ పథకం పూర్తి అవ్వడం ద్వారా గౌతమి నగర్, మైనారిటీ కాలనీ, బెస్త నగర్, అంజలి నగర్, పల్లవి స్కూల్ పరిసరాల ప్రాంతంలోని సుమా రు 200 ఇళ్లకు తాగునీటి సరఫరా గణనీయంగా మెరుగు పడుతుందని. ఇప్పటికే ఉన్న అంబయ కాలనీ రెండు లక్షల 25 వేల లీటర్లు, న్యూ బ్రాహ్మణ కాలనీ రెండు లక్షల 25 వేల లీటర్లు, ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్ నందు నాలు గు లక్షల 50వేల లీటర్లు, గౌతమీ నగర్ 5,8 మీటర్లు, బాయ్స్ హై స్కూల్ 5 లక్షల లీటర్లు ఈ ఎల్ ఎస్ ఆర్ లకు నీటి సరఫరాను చేయా లని ప్రణాళిక చేయబడింది. అయితే అంపయ్య కాలనీ న్యూ బ్రాహ్మణ కాలనీ లకు ప మునిసిపల్ మరియు రైల్వే అధికారులతో సమన్వయం చేసి అనుమతులు సాధించి ఈ రెండు ప్రాంతాల నీటి సరఫరా సమస్యను పూర్తి గా పరి ష్కా రి స్తాం. అదేవిధంగా అమృత్ 2.0 పథకం కింద 42 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. పట్టణంలో అవసరమైన చోట్ల కొత్త నీటి పంపిణీ పైపులైన్లు వేయడం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించే చర్యలు తీసుకుం టాం అని అన్నారు. ఈ కార్యక్రమం కూటమి నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో రికార్డుల తనిఖీ




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్ డిసెంబర్ 23 :** చింతకొమ్మదిన్నె మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు రికార్డుల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసు డైరీలు, జనరల్ డైరీ, పెండింగ్ కేసులు, నిబంధనల అమలు తదితర రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని డీఎస్పీ సూచించారు. కేసుల విచారణలో వేగం పెంచి, న్యాయపరమైన విధానాలను కచ్చితంగా పాటించాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల మద్దిలేటి, ఎస్సై శ్రీనివాసులు రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధనుర్మాసం పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం సభ్యుడు తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ దంపతులు.



**చాగలమర్రి , డిసెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ ) :** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమ్ర రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ప్రతి రోజు ధనుర్మాసం పూజలు అత్యంత వైభవ ంగా జరుగుతున్నాయి. మంగళ వారం ఉదయం ధనుర్మాసం పూజలో పాల్గొన్న రామకృష్ణ మెడికల్ స్టోర్ అధినేత , ఆర్యవైశ్య సంఘం సభ్యుడు తొమం డ్రు నాగేంద్ర కుమార్ సతీమణి సుప్రజ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధార లక్ష్మణ బాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వర ప్రసాద్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య రక్షణకు రెండు చుక్కలు

- చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి
- రాష్ట్ర తూర్పు కాపు అద్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు




**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :**చిన్నారుల నిండు నూరేళ్ళ ఆరోగ్య రక్షణకు రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర తూర్పు కాపు అద్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు అన్నారు. జి సిగడాం మండలం పెంట గ్రామంలో శిశు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని. ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా భారత దేశాన్ని రూపొందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. పోలియో వంటి ప్రాణాంతకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారుల భవిష్యత్ సురక్షితంగా ఉండేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం. ఎమ్ జి సత్యవతి ,వి మౌళి ,పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆన్లైన్ సేవ బుకింగ్ కౌంటర్ ప్రారంభం



**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ వారి సూచనలు అనుసరించి శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దర్శనము,ప్రసాదము, వసతి గదులు,వివిధ సేవలు ఆన్లైన్ సేవ బుకింగ్ కౌంటర్ ను మంగళవారం వేద పండితు లు,అర్చకులు పూజ నిర్వహిం చారు. అనంతరం ఆన్లైన్ కౌంటర్ ను ప్రారంభించిన ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు,అధికారులు ప్రారంభించారు.

## ఎమ్మిగనూరులో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

- మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి




**ఎమ్మిగనూరు డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):** పట్టణంలోని గోనెగండ్ల బైపాస్ రోడ్లో జరుగుతున్న రోడ్డు సర్కిల్ నిర్మాణం, విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 5వ తేదీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా పట్టణానికి విచ్చేసే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పనులు సజావుగా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## మడకశిరలో టీడీపీ జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం - అభినందన సభకు ఏర్పాట్లు పూర్తి



**గుడిబండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23 :** గుడిబండ:తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్.ఎస్. రాజు ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, ఆయనకు మడకశిర పట్టణంలో 24 డిసెంబర్ 2025 బుధవారం ఉదయం 10:00 గంటలకు ఘన స్వాగతం పలికే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగతం అనంతరం, పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి నివాసానికి చేరుకుని ఆశీస్సులు తీసుకుంటారు. అక్కడినుండి వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ర్యాలీగా సాగి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొంటారు. ఈ సభలో నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.డి. శ్రీనివాస్ మూర్తి తెలిపారు.

## పడారుపల్లి నందు స్మశాన వాటికను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



**డిసెంబర్ 23 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పడారుపల్లి నందు స్మశాన వాటికను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి 23వ డివిజన్ అభివృద్ధికి 6 కోట్ల 35 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, 23వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల మధు, టిడిపి నాయకులు పుల్లా రెడ్డి, పాముూరు సుధాకర్ రెడ్డి, నెలపూడి సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి, చల్లా సుబ్బన్న, సికారి భాస్కర్, బాపూజీ, చిన్న మల్లికార్జున, మురళి రెడ్డి, పాముూరు మనోహర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కాకు వెంకటేశ్వర్లు, మోదేపల్లి శివ, మేకల రాజన్న, ఈర్ల రామచంద్రయ్యా, ఉమర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఎమ్.ఎఫ్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గా ఆవుల కృష్ణకిషోర్



**బద్వేల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు గా ఆవుల కృష్ణ కిషోర్ ఎన్నికయ్యారు. ఆమేరకు రాష్ట్ర అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి, జాతీయ నాయకులు శ్రీనివాస్ సమక్షంలో కడప జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మరియు కార్యదర్శులు సుధీర్ కుమార్ రామచంద్ర ల ఆధ్వర్యంలో కడపలోని ప్రెస్ క్లబ్ లో ఎన్నిక జరిగింది. అనంతరం బద్వేలులో ఏపీఎంఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపాటి రఘు రాములు, ట్రెజరర్ గా దేరంగుల నరసింహులు, సహాయ కార్యదర్శులుగా ఏ. కిషోర్, డి శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాజారెడ్డి, రహీమ్, రవికుమార్, ఓబయ్య, బాలస్వామి, చాన్ బాషా, తదితరులు ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ ఎంఎఫ్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఏపీ ఎంఎఫ్ అధ్యక్షులు ఆవుల కృష్ణకిషోర్ పేర్కొన్నారు.

## ఖడ్గపూర్ నాటకపరిషత్ కు న్యాయ నిర్ణేతగా మానాపురం సత్యనారాయణ.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 23. :**పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖర్గ్పూర్ ప్రవాసాంధ్ర నవ్య కళాపరిషత్ 69వ వార్షిక జాతీయస్థాయి నాటికల పోటీలకు పాలకొల్లుకు చెందిన రంగస్థల నటులు మానాపురం సత్యనారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పశ్చిమ బెంగాల్లోని రాష్ట్రంలో ఖర్గపూర్ లోని రైల్వే ఉద్యోగులు ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని దాదాపు 68 సంవత్సరాల క్రితం ఈ నాటిక పోటీలను ప్రారంభించారు. సినిమా థియేటర్ లా సొంతంగా ఇండోర్ వేదికను కూడా ఏర్పాటు చేసుకొని అత్యంత వైభవంగా నాటికల పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు ఏడు నాటికలు ప్రదర్శించారు .ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలగా ఆంధ్రప్రదేశ్ పాలకొల్లుకు చెందిన మానాపురం సత్యనారాయణ తో పాటు చత్తీస్గడ్ రాష్ట్రాం, భిలాయ్ కి చెందిన లండ రుద్ర మూర్తి, కలకత్తాకు చెందిన బల్ల ప్రకాష్ రావు వ్యవహరించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ సంస్థ కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మానాపురం సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. మానాపురం సత్యనారాయణకు ఖర్గ్పూర్ లో సన్మానం జరగడం పట్ల పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ , గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ఉపాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, విటాకుల రమణ కార్యదర్శి జక్కంపూడి కుమార్ సహాయ కార్యదర్శులు దాసరి నాని ,రెడ్డి వాసు ,కోశాధికారి కొనిజేటి గుప్త, కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, నడపన శ్రీనివాస్ అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్ రవి అభినందించారు.

## ఇరువురి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో గుర్తు తెలియని వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా, మరొకరు సంజీవ్ నగర్ లో పెద్దన్న అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, సాయి, కిరణ్ కుమార్ సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని

ఇటీవల జిల్లాలో సంభవించిన మొంథా తుపాను
ప్రభావిత గ్రామాల్లో గుర్తించిన 3520 కుటుంబాలకు
ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలను
యుద్ధప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్
హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.



**డిసెంబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాలులో మొంథా తుపాను ప్రభావిత గ్రామాల బాధితులకు కల్పించాల్సిన మౌలికవసతులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుపాను సమయంలో జిల్లాలో 3520 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారు నివసిస్తున్న గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తించినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి విపత్తు సంభవించినా వీరందరూ సురక్షితంగా ఆయా గ్రామాల్లోనే ఉండేలా చూడాలన్నది ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ వివరించారు. వీరందరికి ఆయాశాఖల అధికారులు నిర్దేశిత సమయంలోగా ప్రభుత్వపరంగా అన్ని వసతులు కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషిచేయాలన్నారు.గుర్తించిన వారిలో 780మందికి ఆధార్‌కార్డులు లేవని, 820మందికి రేషన్‌కార్డులు లేవని, జనవరి 31లోగా వీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఇవో, సివిల్ సప్లయిస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 1400మంది మహిళలను పొదుపుసంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని డిఆర్‌డిఎ పీడీకి సూచించారు. 1300మందికి బ్యాంకు అకౌంట్లు ప్రారంభించాలని ఎల్‌డిఎంకు సూచించారు. 1800మంది ఇళ్ల స్థలాలు, 1000మందికి ఇళ్లు, ఇంటి మరమ్మతులు చేపట్టాలని హౌసింగ్ అధికారులను, డిఆర్‌వోను ఆదేశించారు. జాబ్‌కార్డులు, ఫిషర్‌మెను మెంబర్‌షిప్ ఇప్పించాలన్నారు. సామాజిక పింఛన్లు 20మందికి, 43మందికి తల్లికి వందనం, 438మందికి దీపం కనెక్షన్లు మంజూరు చేయాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. 34మంది పిల్లలు బడికి వెళ్లకుండా ఉన్నారని, వారందరిని పాఠశాలల్లో చేర్పించాలని డిఇవోను ఆదేశించారు. సిసి రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ 3520 కుటుంబాలకు గుర్తించిన అన్ని సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో విజరుకుమార్, జడ్పీ సిఇవో శ్రీధర్‌రెడ్డి, డిపివో వసుమతి, డిఆర్‌డిఎ, మెప్మా పిడిలు నాగరాజకుమారి, గంగాభవాని, ఎల్ డి ఎం మణి శేఖర్, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, మెప్మా పిడి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న - ఎమ్మెల్యే చిర్రి.

.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఎమ్మెల్యే .

టి. నర్సాపురంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు .

ప్రజా పిర్యాదులతో కిటకిటలాడిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి'.

.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

ప్రతి సమస్యకు బాధ్యతాయుతమైన పరిష్కారం అందిస్తాం ఎమ్మెల్యే.



**డిసెంబర్.. 23..( ప్రజాజ్యోతి / టి.నర్సాపురం) :** టి. నర్సాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా పిర్యాదులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.జనవాణి కార్యక్రమానికి విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాల రాజు ముందుగా రుద్రకోట రాజుగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టి. నర్సాపురంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని, అక్కడి నుంచి ర్యాలీగా జనవాణి వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు.వేదిక పైకి వచ్చాక ఎమ్మెల్యే ప్రజల నుంచి వచ్చిన వివిధ అంశాలపై అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, సమస్యలపై లోతుగా చర్చించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి పిర్యాదుకు స్పష్టమైన కాలపరిమితితో కూడిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఎమ్మెల్యే ఖచ్చితంగా ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,"ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన బాధ్యత. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. జనవాణి వేదిక ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా ఉండాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలోజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డం మనుగు రవికుమార్,జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,పూనెం ఆదిత్య,టీడీపీ రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జైవరపు శ్రీరామ్మూర్తి, జెడ్ల సత్యనారాయణ,టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్,నెల్లూరి వెంకట చలపతిరావు, పిన్నమనేని మధు, ఆచంట సూర్యనారాయణ, నాలి చక్రవర్తి, కంప సాటి రమేష్, నవీన్, పి. మధుమరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరుజిల్లాలో shrimp processing units లలో బాల కార్మికుల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్.




నెల్లూరు అంబేద్కర్ భవన్ నందు shrimp processing units లో పని చేసే వర్కర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఫిషరీస్ డిపార్ట్మెంట్ గారు శ్రీ షాన్ భాష గారు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీ సత్యనారాయణ గారు, జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ బి. సురేష్ గారు, SARDS NGO నుండి సుమన్ గారు, నవజీవన్ ఎన్జీవో నుండి పెంచలయ్య గారు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. సురేష్ గారు మాట్లాడుతూ ప్రాసెసింగ్ యూనిట్స్ లో చైల్డ్ లేబర్ ఉండకూడదని చైల్డ్ లేబర్ పెట్టుకున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్కడైనా సరే చైల్డ్ లేబర్ ఉన్నట్లయితే 1098కి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ గారు శ్రీ షాన్ భాష గారు మాట్లాడుతూ ప్రాసెసింగ్ యూనిట్స్ నీ నిర్వహించడానికి కావలసి నటువంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి చట్ట పరంగా ఎటువంటి రూల్స్ పాటించాలని చట్టం గురించి వివరించడం జరిగింది. చైల్డ్ లేబర్ డిపార్ట్మెంట్ శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ చైల్డ్ లేబర్ యాక్ట్ గురించి , యజమానుల పైన ఎటువంటి శిక్షలు ఉంటాయి యజమానులు పిల్లల్ని పనులు పెట్టుకుంటే యజమానులు నుండి పిల్లలకు ఇప్పించే, నష్ట పరిహారం గురించి తెలియజేశారు. %వ్రష్టతీఅఎజూ% ప్రాసెసింగ్ యూనిట్స్ లో తీసుకునే వర్కర్స్ యొక్క ఏజ్ ను 19 ఉండే వాళ్లను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది డ్యూటీ లో జాయిన్ చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలోని %ంష్ట్రతీఅఎజూ% ప్రాసెసింగ్ యూనిట్స్ లోని వర్కర్స్ మరియు నవజీవన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా నేడు విశ్వ హిందూ పరిషత్ ర్యాలీ

**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు విశ్వ హిందూ పరిషత్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బంగ్లాదేశ్ లో చంద్ర దాస్ దీపు అనే అమాయకుడైన హిందువుని వందల మంది జిహాదీ మూకలు అతని ఇంటి పైన దాడి చేసి కొట్టి, సజీవ దహనం చేశారని, ఇలా ప్రస్తుతం వందల మంది హిందువులపై జరుగుతూ ఉన్నాయి. ఆ దాడులను ఖండిస్తూ, ఆ దాడులకు నిరసనగా ఈ ర్యాలీ విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం (శ్రీకృష్ణ గీతాశ్రమం ) వద్ద ఉన్న నుండి శివాలయం కూడలి వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రతీ హిందువు పాల్గొనడం ద్వారా బంగ్లాదేశ్ హిందువుల హక్కుల పరిరక్షణకు , అన్ని హిందూ సంఘాలు కలిసి మన నిరసన గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు.

## సర్వేపల్లి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు.


స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.





**ముత్తుకూరు, డిసెంబర్ 23( ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వ పరిపాలనలో సర్వేపల్లి నియోజకవర్గం నందు వెంకటాచలం ప్రాంతం వద్ద రెండు ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అదానిఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఫౌండేషన్ నిర్వహించగా ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఫౌండేషన్ ద్వారా కృష్ణపట్నం, ముత్తుకూరు గ్రామపంచాయతీలకు రెండు చెత్త వాహనాలను, అదేవిధంగా ఈ రెండు గ్రామాల్లోని గిరిజన విద్యార్థులకు స్కూలుకు వెళ్లేందుకు రెండు వ్యాన్లు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభం చేశారు. ఎమ్మెల్యే తో పాటు కృష్ణపట్నం పోర్టు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ పోర్ట్ యాజమాన్యం ముత్తుకూరు గ్రామపంచాయతీని దత్తత తీసుకొని కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ కు 30 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక కోటి 19 లక్షల రూపాయలతో 345 సోలార్ లైట్లు తో పాటు రెండు కోట్లతో స్మశానం అభివృద్ధి పనులు చేసేందుకు యాజమాన్యం సిద్ధపడిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అధ్వానంగా నడిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, మండల టిడిపి అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యాచకులకు,సాధువులకు కడుపు నింపే..రాముడన్న





**దువ్వూరు, డిసెంబరు 23 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో సాధువులకు సంగటి ముద్ద కార్యక్రమ ఐదోవ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.దువ్వూరు మండలం పెద్ద జొన్నవరం గ్రామానికి చెందినకూరగాయల చిరు వ్యాపారి ముగివాళ్ళ రాముడు గత ఐదు సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్న "సాధువులకు సంగటి ముద్ద" సేవా కార్యక్రమం. ఈ సందర్భంగా దువ్వూరు టౌన్‌లో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం యాచకులు, సాధువులకు సంగటి ముద్దను స్వయంగా వండి భోజనం అందిస్తూ మానవతా సేవకు నిదర్శనంగా నిలుస్తున్న ముగివాళ్ళ రాముడి సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు. తన చిరు వ్యాపారంతో వచ్చే కొద్ది ఆదాయంలో నుంచే ఈ సేవను కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి మండలంలోని పలు ప్రాంతాల నుంచి యాచకులు, సాధువులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో వారందరికీ రుచికరమైన భోజనం వడ్డించారు.అన్నదానం అనంతరం మండలంలోని ప్రముఖ సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో యాచకులు, సాధువులకు నూతన వస్త్రాలను కూడా దానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సమాజంలో సేవా భావనను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన "సాధువులకు సంగటి ముద్ద" కార్యక్రమం మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.ఈ మాజీ డీసీసీ బ్యాంకు చైర్మన్ ఇరంగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, రిటైడ్ ఉపాధ్యాయులు వీరభద్రుడు, మూలపల్లె వాహబ్, చిత్త గిరి ప్రణీత్ రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు,సేవా సంస్థల సభ్యులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలి.

## దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదు!

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నా రాజకీయ భవిష్యత్తు

## ఎదుగుదల,ఎమ్మిగనూరు ప్రజల ప్రేమను ఓర్వలేకే దుష్ప్రచారాలు.

**-బుట్టా రేణుక గారు**



**ఎమ్మిగనూరు డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నాపై "పార్టీ మారుతున్నారు", "బీజేపీ-జనసేనలో చేరుతున్నారు" అనే అసత్య పుకార్లు, తప్పుడు ప్రచారాలు కావాలని పునరావృతంగా ప్రచారం చేయబడుతున్నాయి. ఎమ్మిగనూరునియోజకవర్గంలో మా పార్టీ పట్ల, నా పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్థ రాజకీయ శకులు, రాజకీయంగా దిగజారిన వ్యక్తులు ఈ నీచమైన దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారు. ప్రజలు ఈ కుట్రలను స్పష్టంగా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలి.నేను పూర్తిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకురాలిని. సామాజిక న్యాయం, సంక్షేమ పాలన, బలహీన వర్గాల సాధికారత అనే పార్టీ మూల సిద్ధాంతాలే నా రాజకీయ జీవనానికి దారిదీపాలు.ఈ సిద్ధాంతాలను జీవితాంతం అనుసరిస్తూ ముందుకు సాగడమే నా స్పష్టమైన సంకల్పం. మా పార్టీ సిద్ధాంతాలే నా సిద్ధాంతాలు, మా అధినేత ఆలోచనలే నా రాజకీయ దారిదీపం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నిర్మాణకర్త, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నాపై పెట్టుకున్న అపార విశ్వాసమే నా రాజకీయ జీవితానికి బలం. అదే విశ్వాసంతోనే గతంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించి, రాష్ట్రవ్యాప్తంగా అనేక కీలక కార్యక్రమాల్లో బాధ్యతలు అప్పగించారు.అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేసే అవకాశం ఇచ్చి, నా పనితీరు, నిబద్ధతపై సంతృప్తి చెంది ప్రస్తుతం కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించారు. ఇది నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి, నా అంకితభావానికి స్పష్టమైన నిదర్శనం.ఇంతటి గౌరవాలు, బాధ్యతలు లభిస్తున్న తరుణంలో నేను పార్టీ మారుతానన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, అర్థహీనమైన కుట్ర మాత్రమే ఇది ప్రజలను తప్పుదోవ పట్టించాలనే రాజకీయ లాభం కోసం చేసే చౌకబారు ప్రయత్నం.ఈరోజూ అదే జరుగుతోంది ప్రజల అక్కసు ఓర్వలేకే ఈ పుకార్లుపుట్టిస్తున్నారు.ఎమ్మిగనూరు నియోజకవ ర్గంలో గత రెండు సంవత్సరాలుగా కొనసా గుతున్న మా పార్టీ కార్యాలయం యథావిధిగా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంది. అదేవిధంగా కర్నూలులో కూడా పార్టీ కార్యాలయం ఉంది అక్కడ అందుబాటులో ప్రజలతో మరింత దగ్గరగా ఉం టున్నాము. ఇవన్నీ పార్టీ బలోపేతానికి తీసుకు ంటున్న సహజమైన, పారదర్శక చర్యలే ఎలాంటి రాజకీయ మార్పులకు సూచన కాదు.ఈ సందర్భంగా అసత్య పుకార్లు పుట్టించి, కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్న వారికి ఒకటే సూటిగా హెచ్చరి స్తున్నాను రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవా లి.వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు కొనసాగిస్తే, వాటిని సహించేది లేదు. మీరు దీన్ని వార్నింగ్‌గా, అభ్యర్థనగా లేదా వాస్తవాల హెచ్చరికగా తీసుకోండి % - మీ ఇష్టం. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు.ఎవరు నిజాయితీగా ఉన్నారో, ఎవరు కుట్రలు చేస్తున్నారో వారికి స్పష్టంగా తెలుసు. ప్రజలే మీ అసత్యాలను గుర్తించి తగిన విధంగా స్పందిస్తారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, మా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు మేము ఎల్లప్పుడూ అండగా, అందుబాటులో ఉంటాం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశాలకు లోబడి, పార్టీ బలోపేతమే మా ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ నజీర్ అమ్మద్, శివారెడ్డి గౌడ్, ముగతి విరుపాక్షి రెడ్డి, పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు..మాజీ ఎంపీ రంగయ్య.

## కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు కడవరకు తోడుంటా.

## కళ్యాణదుర్గం లో కార్యకర్తల కోసం రంగయ్య భావోద్వేగ నిరీక్షణ.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** ప్రస్తుత రాజకీయాల్లో నాయకుడు అంటే కేవలం ఆదేశాలు ఇచ్చేవాడు మాత్రమే కాదు,కష్టకాలంలో కార్యకర్త వెన్నంటి ఉండి ధైర్యం చెప్పేవాడే నిజమైన నాయకుడని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మరొక్కసారి నిరూపించుకున్నారు.వివరాలు ఇలా బొమ్మగానపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు అరెస్టయిన క్షణం నుండి,వారికి బెయిల్ వచ్చి క్షేమంగా బయటకు వచ్చేవరకు ఆయన అలుపెరగని పోరాటం చేశారు.కార్యాలయాన్నే నివాసంగా మార్చుకుని.తన మనుషులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తను ఇంటికెళ్లి ప్రశాంతంగా నిద్రపోలేనని,వారిని విడిపించే వరకు విశ్రమించనని తలారి రంగయ్య భీష్మించుకు కూర్చున్నారు. కార్యకర్తలు అరెస్టయిన నిమిషం నుండి బెయిల్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కళ్యాణదుర్గం పార్టీ కార్యాలయంలోనే ఉండి ప్రతి అడుగును పర్యవేక్షించారు.ఆ నిరీక్షణలో ఒక నాయకుడి ఆవేదన కంటే,తన కుటుంబ సభ్యుల కోసం తపించే ఒక పెద్ద దిక్కు ఆరాటం కనిపించింది.అర్ధరాత్రి వేళ ఆనంద భాష్పాలు కురిసెలా.రాత్రి సమయానికి బెయిల్ పై విడుదలైన బొమ్మగానపల్లి కార్యకర్తలు నేరుగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.తమ కోసం ఎదురుచూస్తున్న నాయకుడిని చూడగానే కార్యకర్తలు భావోద్వేగానికి లోనయ్యారు.వారిని ఆత్మీయంగా అక్కున చేర్చుకున్న రంగయ్య వారికి సమాధానంగా తెలుపుతూ ఎవరూ భయపడొద్దు,మీకు నేనున్నాను,మన పార్టీ ఉందని,న్యాయం కోసం చేసే పోరాటంలో మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాననీ,భరోసా ఇచ్చారు.అదే విధంగా లీగల్ టీమ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,కార్యకర్తల విడుదల కోసం చట్టపరంగా పోరాడిన వైఎస్సార్సీపీ లీగల్ టీం సభ్యులకు తలారి రంగయ్య మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,కార్యకర్తల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘటనతో కళ్యాణదుర్గం వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.మా నాయకుడు మాతోనే ఉన్నాడు అనే ధైర్యం ప్రతి కార్యకర్త ముఖంలో కనిపిస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పంచాయతీ కార్యాలయానికి భూమి పూజా చేసిన గుమ్మనూరు నారాయణస్వామి

## గుమ్మనూరు నారాయణ స్వామికి కోలాటాలతో ఘన స్వాగతం పలికిన చిన్నారులు




**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని నల్ల దాసరి పల్లిలో 32 లక్షల రూపాయ లతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి భూమి పూజ చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి కి గ్రామ ప్రజల, కూటమి కుటుంబ సభ్యులు కోలాటంతో చిన్నారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూ ఇంతటి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు కోలాటంతో సంతోషాలు నడుమ స్వాగతించిన చిన్నారులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అని,మన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం గతంలో ఎక్కువ శాతం పంచాయతీల్లో వైసిపి సర్పంచ్లే ఉన్నారు.అయినా గాని గత ప్రభుత్వం నలుసంత కూడా సర్పంచులకు విలువ ఇవ్వలేదు. గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందని సర్పంచ్లు రోడ్డు ఎక్కి ధర్నాలు చేసే పరిస్థితి గత వైసిపి ప్రభుత్వం లో ఉండేది.కానీ మన కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకాలతో, పల్లె పండుగ కార్యక్రమంలో ప్రతి పల్లెకు నిధులు కేటాయించి సిసి రోడ్లు, పశువుల షెడ్లు, పశువు ల నీటి తొట్టెలు, డ్రైనేజీలు నిర్మాణాలు చేసుకోగలిగాం. సర్పంచ్ అంటే ఒక పంచాయ తీకి ప్రధాన పౌరుడు అలాంటి గొప్ప స్థానంలో ఉన్న సర్పంచ్ కు వాలంటీర్కు ఉన్న విలువ కూడా ఇవ్వలేదు. గ్రామాల్లో ఇలాగే ఐక్యతగా ఉందాం రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి బాటలో నడుపు దాం. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు 20 గంటలు రాష్ట్ర అభ్యున్నతి కోసం శ్రమిస్తున్నా రు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నా రని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేయడానికి ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి పెట్టుబడుల వెల్లువ తీసుకొస్తున్నారు. గతంలో తల్లికి వందనం కుటుంబంలో ఒకరికే ఇచ్చేవారు కానీ ఇప్పు డు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తున్న మన మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వృద్ధులకు,వితంతువు లకు 4000 రూపాయలు, వికలాం గులకు 6000 మంచానికి పరిమితమైన వారికి 15000 ఎన్టీఆర్ భరోసా పింఛన్ను అందిస్తుంది మన ప్రభుత్వం అని అన్నారు. డీఎస్సీ ద్వారా 16 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు మరియు మరో పదహారువేల పోస్టులు కానిస్టేబుల్ నియమక పత్రాలు అందించింది కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి దిశగా జాబ్ మేళాలు : కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జాబ్ మేళాల ద్వారా అర్హత కలిగిన యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో నిర్వహించనున్న ఈ జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ కంపెనీలు పాల్గొని, అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్హతలు, నైపుణ్యాలను బట్టి ఎంపిక ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం. మాధవి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏడీఎస్‌డీ (ఇంచార్జ్) రవికిరణ్, వైపీ హారిక సౌగంధి తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా ప్రహ్లాద రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా జగన్మోహన్ రెడ్డి నియామకం





**బద్వేలు, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** అఖిలభారత రెడ్డి సంఘంలో కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రహ్లాద రెడ్డిని జిల్లా కార్యదర్శిగా, బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామానికి చెందిన బిజవేముల జగన్మోహన్ రెడ్డిని బద్వేలు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి లు నియమించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రహ్లాద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ మాపై నమ్మకంతో అఖిలభారత రెడ్డి సేవా సంఘంలో పదవి బాధ్యతలు అప్పజెప్పి నియమించినందుకు జిల్లా వ్యాప్తంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# ఇన్చార్జిల పాలన కాకుండా రెగ్యులర్ అధికారులను కేటాయించాలి




**బద్వేల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** జిల్లా లో ప్రధానంగా యువత,నిరుద్యోగులకు సంబంధించిన శాఖలు ఇంచార్జీలతో కాలం గడుపుతున్నారని తక్షణమే ఆయా శాఖలకు రెగ్యులర్ అధికారులను నియమించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని విరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు జిల్లా కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో నిరుద్యోగ యువతకు సంబంధించిన శాఖ కు ఇంచార్జి పాలన సాగిస్తున్నారని తద్వారా అధికారులను నిరుద్యోగులు కలవాలంటే అధికారులు అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం అధికారి రెగ్యులర్ అయితే డిఆర్డిఏ గా ఇంచార్జ్ పార్లసాగిస్తూ ఉన్నారని వివిధ రకాల కారణాలతో కలవాలంటే అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడిందని అలాగే ఉపాధి కార్యాలయం అధికారి పరిస్థితి అదేనని రెగ్యులర్ ఉపాధి కార్యాలయం అయితే పర్యాటక శాఖలో ఇంచార్జి గా ఉండే పరిస్థితి ఉన్నదని అలాగే బీసీ సాంఘిక సంక్షేమ కార్యాలయం గుణ ఇన్చార్జి అధికారి తో పాలన సాగించడం అని ఇలా చాలా వరకు ఉన్నాయని అన్నారు.అధికారుల కారణంగా పలు శాఖలు ఇంచార్జీలుగా ఉంటే పని ఒత్తిడి అయ్యే పరిస్థితి అని అన్నారు. సమస్య తెలుపుకోవడానికి కార్యాలయానికి వస్తె క్యాంపు లతో నిత్యం ఉండటం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఇంచార్జీలు కాకుండా రెగ్యులర్ అధికారులను కేటాయించాలని కోరుతున్నామని అన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ నగరనాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రెండు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలి-ఎంపీజే



**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండలం ఖాదర్ బాద్ గ్రామంలో ఉండే. ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 120 మంది ఒకటి నుండి 8 తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు ఇక్కడ రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి ఒక తరగతి గదిలో ఇద్దరు టీచర్లు బోధిస్తున్నారు విద్యార్థులకు చదువు చెప్పడానికి వినడానికి విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్నది కావున జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి స్పందించి ప్రక్కనే నిర్మించి ఉన్న తరగతి గది స్లాప్ బేసి పూతులు చేసి సత్వరం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్. పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష. కార్యదర్శి రఫిక్. ఎంపీజే సభ్యులు ఎస్పీ ముక్తియర్. సాబీర్.ఫరాన్. తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు దినోత్సవంలో వ్యవసాయ పనిముట్లు పంపిణీ.

కేక్ కటింగ్ చేసి రైతులకు శుభాకాంక్షలు.

రైతులకు అండగా నిలవండి..

మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ.



**ముత్తుకూరు, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామంలో మంగళవారం అదా నీ ఫౌండేషన్ యాజమాన్యం జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక రైతుల తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కృష్ణపట్నం ఆలయాల మాజీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఫౌండేషన్ శుభాకాంక్షలు తెలియజేసింది. కేక్ కటింగ్ చేసి రైతులకు తినిపించారు. తదుపరి వర్మీ కంపోస్టింగ్- వర్మి వాష్ ఉత్పత్తి కేంద్రాన్ని రైతులు కలిసి సందర్శించారు. అనంత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి మాట్లాడారు. కృష్ణపట్నం కేంద్రంగా ఫౌండేషన్ యాజమాన్యం జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతు వ్యవసాయం చేస్తేనే ప్రతి ఒక్కరికి ఆహారం అందుతుందన్నారు. రైతు క్షేమం బాగుంటేనే రాజ్యం బాగుంటుందని మాజీ ఎంపిటిసి పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులు కూడా రైతులకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా పౌండేషన్ సమకూర్చిన వ్యవసాయ పనిముట్లను విచ్చేసిన రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజన్, సెల్వ రాజ్ , స్థానికులు రాజా, వెంకట రమణయ్య, మురళీ సాహుల్, రైతులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సిబ్బంది ,పాల్గొన్నారు.

# వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ పరిష్కారాల వేదికలో పాల్గొన్న ఆత్మకూరు ఆర్డీవో: బి పావని...



**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి న్యూస్:** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు పంచాయతీ పాత జంగాలపల్లి గ్రామం నందు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ గ్రామ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆత్మకూరు ఆర్డిఓ బి.పావని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పావని మాట్లాడుతూ గ్రామంలో రైతు ల పొలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తెలియపరిస్తే వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పావని, ఎమ్మార్వో పద్మజ,డిప్యూటి ఎంపీడీవో మరియు తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు వీరపురెడ్డి సుదర్శన్ రెడ్డి, షేక్ ఖాజావల్లి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

– కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన

ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్




**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : గత రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌లో హిందూ సోదరులపై అతి దారుణంగా కిరాతకమైన దాడులు జరిగాయని, నడి రోడ్డుపై చితకబాది హత్య చేయడం అత్యంత బాధాకరమని ఇర్ఫాన్ భాషా తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలో ఉన్నా హిందువులు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై ఇప్పటివరకు ప్రధాని గానీ, కేంద్ర మంత్రులు గానీ స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఒకవైపు రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాలకు ప్రత్యేక ప్యాకేజీలు, వసతులు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆరోపించారు. దేశంలో మైనారిటీలపై జరిగే ఘటనలపై మౌనం వహిస్తూ, విదేశాల్లో హిందువులపై జరుగుతున్న హింసపై కూడా ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ప్రజలు దీని గురించి ఆలోచించాలని గమనించాలని కోరారు. బాంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ, ఆ దేశ రాజకీయ నాయకులకు భారత్‌లో భద్రత కల్పించడం రాచమర్యాదలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఇర్ఫాన్ భాష ప్రశ్నించారు. హిందువుల రక్తం కారుతున్నప్పుడు స్పందించని కేంద్ర ప్రభుత్వం, రాజకీయ, దౌత్య ప్రయోజనాల కోసం మాత్రం అదే దేశాల నేతలకు గౌరవాలు కల్పించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని దేశాలతో చర్చలు జరిపి, హిందువులు, భారతీయులు మాత్రమే కాకుండా ఏ మతానికి చెందిన వారైనా సురక్షితంగా జీవించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్‌లోనే కాకుండా ప్రపంచంలోని ఏ దేశంలోనైనా హిందువులకు ఇబ్బందులు కలగకుండా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# సౌత్ జోన్ క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక

## కళాశాలలో క్రీడా విజేతలకు అభినందన




**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపు రంలో జరిగిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో గుంతకల్ శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఆట తీరును ప్రదర్శించి సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపి కయ్యారు. ఖోఖో, బ్యాడ్మింటన్, బాక్సింగ్,క్రికెట్ విభాగపు పోటీ లలో రాణించి సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఖోఖో పోటీలలో కళాశాలకు చెందిన టీ తరుణి,బి.ప్రమీల, పి.మోబినా, పి.హేమ, కే.రవళి సౌత్ జోన్ పోటీలకు ఎంపికై, కర్ణాటక రాష్ట్రం లోని ధార్వాడ్ విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ ఒకటి నుంచి ఐదు వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారు. బ్యాడ్మిం టన్ పోటీల్లో కళాశాలకు చెందిన తన్మయి విజయవా డలోని కే.ఎల్ విశ్వవిద్యాల యంలో జనవరి 6 నుంచి 10 వరకు జరిగే సౌత్ జోన్ పోటీ ల్లో పాల్గొంటారు. క్రికెట్ పోటీల కు కాంచన యాదవ్, అన్సల్, సాయి వందన, తన్మయి, మరియు బాక్సింగ్ పోటీలకు టీ.తన్మయి పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయం లో మార్చి 5 నుంచి 8వ తేదీ లో జరిగే బాక్సింగ్ క్రీడా పోటీల కు ఎంపికయ్యారు. తమ కళాశాల నుంచి ఇంతమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనడం తమ కళాశాల కు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అన్నా రు. ఈ సందర్భంగా కళాశాలలో పోటీలలో విజేతలు గా నిలిచి సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన నున్న విద్యా ర్థులకు అభినందన సభను నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించా లని ఆయన ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ప్రిన్సిప ల్ కోరారు. ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందంజ వేస్తూ రాష్ట్రస్థాయి ని దాటి జాతీ యస్థాయిలో రాణిస్తూ అసాధారణ ప్రతిభ ను ప్రదర్శిస్తున్న విద్యార్థులను అభినందించారు. అంతేకాక ఖోఖో విభాగం పోటీల్లో వరుసగా మూడుసార్లు గెలుపొంది అరుదైన ప్రతిభను కనపరు స్తూ ఈ బాలికలు ఇప్పుడు క్రీడా ప్రపంచంలో తమదైన ముద్ర వేస్తున్నారని ఆయన అన్నారు. ఈ క్రీడాకారులు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యా లయం, అనంతపు రం వారి తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ భాషా అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య, ఖాజావలి, అధ్యాప కులు విద్యార్థులు అభినందిం చారు.

# బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభం

**ఇస్రో కు వందవ ప్రయోగం**

**LVM 3-ఎం6 వ్యోమనౌక ద్వారా రేపు ఉదయం 8.54 గంటలకు శ్రీహరి కోట లోని షార్ నుండి ప్రయోగం**

**ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,500 కిలోలు**

**డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** భారత అంతరిక్ష ప్రయోగాల్లో బరువులో అతి పెద్ద ప్రయోగం,గతం లో మూడు టన్నుల లోపల ఉపగ్రహాలు మాత్రమే ప్రయోగించిన ఇస్రో,ఇప్పుడు ఏకంగా ఆరున్నర టన్నుల ఉపగ్రహం ప్రయోగంవాతావరణ పరిస్థితులు,సెల్ టవర్లుతో సంబంధం లేకుండా ప్రపంచం లో ఎక్కడ ఉన్నా 4%+,5+ చీజు ౙౌ=ఖ% కోసం అమెరికా ఉపగ్రహాన్ని తక్కువ ఖర్చుతో నింగిలోకి పంపనున్న భారత్‌ఈ ప్రయోగం పూర్తిగా వాణిజ్య ప్రయోగం,దీంతో భారత స్పేస్ మార్కెట్ కు మరిన్ని ఆఫర్లు రానున్నాయిఈ ప్రయోగం విజయవంతంగా పంపడం ద్వారా భవిష్యత్తు లో భారత్ కూడా భారీ ప్రయోగాలకు ఇతర దేశాల పై ఆధారపడడం మాని సొంతంగా ప్రయోగాలు చేసుకునే స్థాయికి చేరుతుందిసొంత స్పేస్ స్టేషన్ కు,మరిన్ని ప్రయోగాలకు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగం(శ్రీహరి కోటలో ఇస్రో కు చెందిన బూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌం ట్ డౌన్ ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు. అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లే %ూఎవీ% 3-ఎం6 వ్యోమనౌక రేపు ఉదయం 8.54 గంటలకు తెలిపారు. ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,500 కిలోలు ఉన్నట్లు తెలుస్తోంది. స్పేస్ పోర్ట్ లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్వీఎం3- ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు వెల్లడించారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది...బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్.. శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్ట్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా.. ఏ సమయంలోనైనా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీన్ని డిజైన్ చేశారు.




# నేషనల్ హైవే ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయి పరిశీలన

: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో జాతీయ రహదారి%-%16పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మంగళవారం మార్టూరు, జె. పంగులూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను స్వయంగా పరిశీలించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రదేశాలు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై రవాణా శాఖ (ఎం వి ఐ),ఎన్ హెచ్ ఏ ఐ, టోల్ ప్లాజా, రోడ్ సేఫ్టీ అధికారులు మరియు స్థానిక పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా క్రాస్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, టోల్ ప్లాజాల సమీప ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా అవసరమైన మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. హైవేపై ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను తొలగించడం లేదా వాటిని దాటి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా టోల్ ప్లాజాలు, పార్కింగ్ ఏరియాలు, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అలాగే అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఇచ్చిన ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎండి. మెయిన్, చీరాల,ఏఎంబిఐ, రవి నాయక్, ఎన్,హెచ్,ఎ,ఐ టీమ్ లీడర్ ఆర్. సురేష్ బాబు, సేఫ్టీ ఆఫీసర్ ఎస్.కే. బాసిత్, స్థానిక సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తుముకుంట గ్రామ సచివాలయంలో రైతులకు యూరియా పంపిణీ.



**కుందిర్పి మండలం : డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలు మేరకు ఈరోజు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కుందుర్పి మండలం తూముకుంట గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూరియాను ప్రతి రైతుకు అందించాలనే ఉద్దేశంతో,సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా తూముకుంట గ్రామ కన్వీనర్ మంజునాథ,డీలర్ హెచ్.తిమ్మప్ప,టిడిపి నాయకుడు వెంకటేష్,ఉప్పర సురేష్ బాబు,ఈడిగ కేశప్ప,బూత్ కన్వీనర్ కే.గంగన్న,మాజీ డీలర్ లింగప్ప,ఎన్ మంజునాథ,మరియు టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# చెన్నుబోయిన చిట్టిబాబుకి ఘనసత్కారం చేసిన ఎమ్మెల్యే వసంత...!!




**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి మంగళవారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబుకి ఘనంగా సత్కరించారు. విజయవాడ రూరల్ మండలంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కె.వి.కె.లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 23 :** చింతకొమ్మ దిన్నె కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు నందు జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష విక్షణా కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు డా. కె. అంకయ్య కుమార్ పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని, ఆధునిక సాంకేతికతలు మరియు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు రైతులేనని, వారి అవిశ్రాంత శ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమని పేర్కొన్నారు.డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జరుపుకుంటున్నామని, గ్రామీణ సమస్యలపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన మరియు రైతు సంక్షేమానికి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ దినోత్సవం రైతుల అంకితభావాన్ని గౌరవించడానికి ఒక ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు.అలాగే భారత ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ దృక్పథంలో ఉపాధి మరియు జీవనోపాధి హామీ పథకాల ఆవశ్యకతను వివరించారు.డా. యన్. కృష్ణప్రియ, సమన్వయకర్త, ఏరువాక కేంద్రం, ఊటుకూరు మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, తమ కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న విస్తరణ సేవలను తెలియజేశారు.డా. విజయలక్ష్మి, ఆత్మ పథక సంచాలకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన మరియు ప్రధాన మంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకాల ప్రయోజనాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ఎం. నాగరాజ, సహాయ వ్యవసాయ సంచాల కులు, భూసార పరీక్ష కేంద్రం, ఊటుకూరు మాట్లాడుతూ మట్టిపరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేయాలని, పచ్చిరొట్ట ఎరువులు మరియు జీవన ఎరువుల వాడకం ద్వారా భూసారం పెంచి భూమి, నీరు, వాతావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఎస్. ప్రవీణ్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ప్రకృతి వ్యవసాయ విభాగం, వ్యవసాయ శాఖ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, దీర్ఘకాలికంగా లాభదాయకమైన వ్యవసాయం సాధ్యమవుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. వి. సురేష్ కుమార్ రెడ్డి, పద్మజ (సహాయ వ్యవసాయ సంచాల కులు, జిల్లా వనరుల కేంద్రం, కడప), పద్మావతి (ఆత్మ పథక ఉప సంచాలకులు)తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు




# జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధిపై కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టులు.

### కలెక్టర్ సానుకూల స్పందన,విచారణ అధికారుల నియామకం.

### పూర్తిస్థాయి ప్రక్షాళన జరిగే వరకూ ప్రెస్ క్లబ్ సీజ్.

### 9 మంది సభ్యులతో అడ్ హక్ కమిటీ ఏర్పాటు.

**అనంతపురం ప్రతినిధి : డిసెంబర్ 23,( ప్రజా జ్యోతి). :** జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధి,జర్నలిస్టుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జర్నలిస్టులు సమష్టిగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలెక్టరేట్లోని ఆయన చాంబర్ లో కలిసి విన్నవించారు.అనేక సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ పురోగతి కుంటుపడిందని,కొందరు వ్యక్తుల ప్రమేయంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని,ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ నిర్వహణ,కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించుకునేందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ,జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ క్రమంలో ప్రెస్ క్లబ్ కు చట్టబద్ధమైన,హేతుబద్ధతతో కూడిన కార్య నిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ క్రమంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనంతపురం అర్బన్ మండల అధికారి మోహన్,డిసిఓ. అరుణకుమారిలను విచారణ అధికారులుగా నియమించారు.వెనువెంటనే తహసిల్దార్,డిసిఓ లు స్థానిక జిల్లా ప్రెస్ క్లబ్ కు చేరుకుని విచారణ చేపట్టారు.జిల్లా ప్రెస్ క్లబ్ సీజ్.ప్రస్తుతం జిల్లా ప్రెస్ క్లబ్ నిర్వహణ, కార్యకలాపాలు,ప్రెస్ క్లబ్ అభివృద్ధి తదితర అంశాలపై విచారణ అధికారులు జర్నలిస్టుల అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నిర్వహణకు చట్టబద్ధమైన,సక్రమ నిర్వహణకు తగిన నియమ నిబంధనలు ఏర్పరిచి,పూర్తి స్థాయిలో ప్రక్షాళన గావించి,కార్యనిర్వాహక వర్గాన్ని నియమిం చుకునేంత వరకూ ప్రెస్ క్లబ్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం ప్రెస్ క్లబ్ ను విచారణ అధికారులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య,సిఐ యాదవ్ సమక్షంలో విచా రణ అధికారులు పంచనామా నిర్వహించి అన్ని గదులకు,ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారానికి సీళ్లు వేసి సీజ్ చేశారు.జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అడ్ హక్ కమిటీ ఏర్పాటు.జిల్లా కలెక్టర్ కలిసినానంతరం ప్రెస్ క్లబ్ ప్రక్షాళన అభివృద్ధి జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకాబోయే చర్యల్లో భాగంగా విచారణ అధికారులకు తగిన సహాయ సహకారాలు అందించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,సీనియర్ జర్నలిస్టులతో కూడిన సభ్యులతో ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీ ఏర్పాటయి ంది.ఈ కమిటీలో పయ్యావుల ప్రవీణ్,రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి,కేపి.కుమార్,రేపటి రామాంజనేయులు,షఫీ ఉల్లా,అక్బర్, నాగేంద్ర నాథ్ రెడ్డి,హనుమంత రెడ్డి,చంద్రశేఖర్ లను జర్నలిస్టులు ఏకాభిప్రాయంతో నియమించుకున్నారు. జర్నలి స్టుల సంక్షేమానికి సహకరిస్తాం.జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తరఫున హాజరైన తహసిల్దార్ మోహన్,డిసిఓ అరుణకుమారి పేర్కొన్నారు సమాజానికి మార్గదర్శకులుగా ఉంటున్న జర్నలిస్టులకు చట్టబద్ధమైన విధి విధానాలతో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సక్రమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలుంటుందని,ఈ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీ వెంటే ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.



# సామిత్వ 3వ విడత సర్వేపై శిక్షణ కార్యక్రమం.




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 23 :** సామిత్వ 3 వ విడత సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూగ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలులి అను అంశము పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఎం ఓ టి గా శిక్షణ పొందిన పంచాయితి కార్యదర్శులు ఏ అరవింద నాయక్ , ముల్లా శాహినూర్ మరియు ఆదినారాయణ, సర్వే అసిస్టెంట్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాని కి పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 1 నుండి 5, డిజిటల్ సహాయకులు, సర్వే అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది.

# నంద్యాల - గుంతకల్లు మధ్య పగటి పూట రైలు

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల ఇబ్బందులు ఇటీవల పార్లమెంట్ వేదికగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు. లోక్ సభలోనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నపాన్ని పరిగణలోకి తీసుకుంటామని రైల్వే శాఖ మంత్రి పార్లమెంట్ లో హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు గుంతకల్లు నుంచి నంద్యాల మీదుగా మార్కాపురం రోడ్డు వరకు పగటి పూట రైలు నడుపనున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం తెలిపారు. మార్కాపురం టి నంద్యాల టి గుంతకల్ రూట్ లో ప్యాసింజర్ ట్రైన్ కు రైల్వే మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనీ,ఈ ట్రైన్ నెంబర్(57408) మార్కాపురం లో తెల్లవారు జామున 4:30 గంటలకు ప్రారంభం అయ్యి నంద్యాలకు ఉదయం 7:20 గంటలకు చేరుకొని డోన్ మీదుగా గుంతకల్లుకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుందనీ, ఇదే ట్రైన్ నెంబర్ (57407) తిరుగు ప్రయాణంలో గుంతకల్లులో సాయంత్రం 5:30 కి ప్రారంభం అయ్యి నంద్యాల కు రాత్రి 8:30 కి చేరుకొని మార్కాపూర్ కు 10:30 గంటలకు చేరుకుం టుందనీ, త్వరలో పట్టాలు ఎక్కనున్న ఈ రైలును నంద్యా ల జిల్లా ప్రజలు గుంతకల్లు వైపు పగటి పూట రైలు ప్రయా ణం సద్వినియోగం చేసుకువా లని, తన విన్నపాన్ని అంగీకరిం చి నంద్యాల - గుంతకల్లు వైపు పగటి పూట రైలు వేసినందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు.

# రిటైర్డ్ టీచర్ తొడిమె నాగిరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు దుస్తులు పంపిణీ.

### మహోన్నత సేవాతత్పరులు తొడిమి నాగిరెడ్డి చిరస్మరణీయులు

### – వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి



**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** క్రమశిక్షణ, సమయపాలన, వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావం, సేవాతత్వం, మహోన్నత వ్యక్తిత్వంగల ఉత్తమ ఉపాధ్యా యుడిగా ముసల్ రెడ్డిపల్లె, కసునూరు గ్రామాలలో 30 ఏళ్లకు పైగా సుదీర్ఘ కాలం విశిష్ట సేవలదించి, ఎందరో విద్యార్థుల జీవితాలకు పూలబాటలు వేసిన దార్శనికుడు తొడిమె నాగిరెడ్డి జీవితం నేటితరాలకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో నేటియువత అభ్యుదయ భావాలను పెం పొందించుకోవాలని పులివెందుల వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ముసల్ రెడ్డిపల్లెకు చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 14 వ వర్ధంతిని పురస్కరించుకొని, వారికుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరురోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడి. ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండునిమిషాలు మౌనంపాటించారు. అనంతరం నాగిరెడ్డి కుటుంబసభ్యులు సమకూర్చిన దుస్తులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.

# వల్లూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద పాదచారున్ని ఢీకొన్న టిప్పర్, తీవ్ర గాయాలు!



**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** క్షతగాత్రుడు కొప్పోలు గ్రామానికి చెందిన ఓబన్న (60) గా గుర్తింపు. రోడ్డు దాటుతున్న వృద్ధున్ని ఢీకొని వెళ్లిపోయిన టిప్పర్.108 అంబులెన్స్ డాక్టర్ పరిశీలించి కొన ఊపిరితో ఉన్నట్లు నిర్ధారించి కడప రిమ్స్ కు తరలింపు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎంపీడీవో కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 23 :** ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామపంచాయతీలకు ( ఓ ఎస్ ఆర్ ) సొంత ఆదాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవడం పై పంచాయతీ కార్యదర్శిలకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వేయర్లు మరియు విఆర్ఓ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ శిక్షణకు మండల అభివృద్ధి అధికారి శ్రీ ఎస్ నూర్జహాన్ మరియు ఉప మండల అభివృద్ధి అధికారి ని కే సరళమ్మ వారి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది.

# సిపిఐ 101 వ వార్షికోత్సవం జెండా ఆవిష్కరణ .



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 23:** రుద్రవరం మండలములోని పెద్ద కం బలూరు గ్రామంలో సిపిఐ 101వ వార్షికోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాఖ కార్యదర్శి ఏ నాగ నరసింహుడు పతాకావిష్కరణ కావించారు . ఈ పతాకావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్ మండల కార్యదర్శి బాల నరసింహుడు పాల్గొన్నారు .పతాక ఆవిష్కరణ అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పార్టీ ప్రజా ఉద్యమాలతో ప్రజలతో మమేకమై పోరాటాలు నిర్వహి స్తూ ఉంది ఈ 100 సంవత్సరాల కాలంలో పార్టీ ఎన్నో ప్రజా ప్రయోజన కార్మిక కర్షక చట్టాల రూపకల్పనలో పేదవాడికి ఇళ్ల స్థలాలు సాగు భూములు ఇవ్వాలనే సంకల్పంతో దున్నేవాడికి భూమి కావాలని లక్షల ఎకరాలను పంచడంలో సఫలీకృతం అయింది .100 సంవత్సరాలైనా పార్టీ ప్రజల మన్ననలు పొందుతూనే ఉంది అంటే అది పార్టీ సాధించిన పోరాట విజయాలే తార్కాణం స్వాతంత్ర ఉద్యమం దగ్గర నుంచి ఇప్పటివరకు ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్మించి ఉద్యమాలలో ప్రాణాలను సైతం అర్పించి నిర్మించిన పార్టీ నేటికీ ప్రజాదరణ పొందుతూనే ఉంది అలాంటి ఎర్రజెండా పార్టీలో మనం కార్యకర్తలుగా ఉన్నందుకు గర్వపడాలి అదే స్ఫూర్తితో ప్రజా ప్రయోజన ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగాలని చట్ట సభల్లో కమ్యూనిస్టుల పాత్ర కచ్చితంగా ఉండాలని అందుకోసం ఈ స్థానిక సంస్థల ఎన్నికలను పునాదిగా చేసుకొని పోటీలో నిలబడి ఎన్నిక అయ్యేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది .పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలో అడుగుడుతున్న సందర్భంగా జనవరి 18న తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని అందుకోసం కమ్యూనిస్టు పార్టీ ప్రతి సభ్యుడు కార్యకర్త ఖమ్మం తరలివెళ్లి ముగింపు సభను జయప్రదం చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ పతాకావిష్కరణ కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాములేటి, బాల నరసింహుడు, వెంకటేశ్వర్లు, క్లైమేట్ జయమ్మ ,మస్తానమ్మ, సరస్వతి, శ్రీనివాసులు, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# టీవీ 9 మేనేజింగ్ ఎడిటర్ ని పరామర్శించిన ఎమ్మెల్యే వసంత...!!



**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైల వరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్టీవీ 9 న్యూస్ ఛానల్ మేనేజింగ్ ఎడిటర్ రజనీకాంత్ తండ్రి, వామపక్ష కార్మిక ఉద్యమ నేత వెల్లెలచెరువు సాంబశివరావు (81) ఈ నెల 16న మృతి చెండటంతో...ఉదయం గుంటూరులోని వారి నివాసానికి వెళ్లి రజనీకాంత్ ని పరామర్శించారు.ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత, తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న రజనీకాంత్ ని పలకరించి, మనోధైర్యం చెప్పారు. అనంతరం సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వెల్లెలచెరువు సాంబశివరావు బీఎస్ఎన్ఎల్, పోస్టల్ అండ్ టెలికం రంగాల్లో సాగిన అనేక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారన్నారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

# పట్టణంలో జనసేన పార్టీ జెండావిష్కరణకు స్థలం కేటాయించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు జనసేన నాయకులు వినతి



**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణకు స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ మంగళవారం గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ కి జనసేన పార్టీ తరఫున అధికారిక వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు బండి శేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంతకల్లు పట్టణంలో శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించేందుకు మున్సిపా లిటీ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలోఅనంతపురం జిల్లా కార్యనిర్వ హణ కమిటీ సభ్యులు ఎస్. కృష్ణ,చిరంజీవి యువత గుంతకల్లు పట్టణ అధ్యక్షులు పాండు కుమార్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాజుల రఘు, మైనారిటీ విభాగ క్రియాశీలక సభ్యులు ఫిరోజ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అంజి పాల్గొనడం జరిగింది.

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి శాప్ డైరెక్టర్ కార్యాలయంలో - ఉచిత కంటి వైద్య శిబిరం.




**డిసెంబర్.. 23..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన శాప్ డైరెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ వైద్య శిబిరంలో చేగొండపల్లి, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించగా కళ్ళజోళ్ళు అవసరమైన 25 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇవ్వడం జరుగుతుందని, ఆపరేషన్ అవసరమైన 12 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని రాజమండ్రి అకీర హాస్పటల్ కంటి వైద్యులు తెలిపారు . ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ మనిషి శరీర అవయవాల్లో కళ్ళుఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పలు కారణాల చేత కంటి సమస్యలు ఉన్న ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్, కళ్ళజోళ్ళు, మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు, వైద్య సేవలు అందించిన రాజమండ్రి అకిరా హాస్పటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా భారీ ర్యాలీ..



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 23 :** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు, మారణ హోమానికి నిరసనగా ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం రాత్రి హిందూ సంఘాల వారు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్తు, గణేష్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించి హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు నీలకంఠేశ్వరం, బోరెడ్డి లక్ష్మిరెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నిచ్చెన మెట్ల రామయ్య, బ్లడ్ డోనర్స్ సంఘం నాయకుడు ప్యాపిలి చిరంజీవి,చేలుమల రామకృష్ణ, వారణాసి ప్రసాద్ శర్మ, పలుకూరు సురేష్ బాబు, గంగన్న, సోముల శ్రీనివాసరెడ్డి, గ్యాస్ పుల్లయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్జెనపూడిలో ఘనంగా హిందూ సేవా సమ్మేళనం.



**కాకినాడ జిల్లా డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో శివాలయం వద్ద హిందూ సేవా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.వివేకానంద యూత్ అధ్యక్షులు మంతిన పద్మనాభ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్తు ప్రముఖులు హాజరయ్యారు .భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు, హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఈ సమ్మే ళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) వంద సంవత్సరాల సేవా ప్రయాణాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.హిందూ సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టడం, యువతలో దేశభక్తి, ధర్మపరిరక్షణ భావన పెంపొందించడమే ఈ సమ్మేళన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యభాస్కరేంద్ర సరస్వతి (ఉత్తర కాశీ), ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ కుటుంబ సంయోజక్ పెమ్మరాజు సత్యరామచంద్రరావు,శ్రీచక్రసమేత రాజరాజేశ్వరిదేవి పీఠాధిపతివరలక్ష్మి నరసింహరాజు,తేలు రామకృష్ణ,దాకారపు కృష్ణ,పల్లా దుర్గ,పడాల సతీష్,పల్లా దేవుళ్ళు, నమ్మి వీరబాబు,గాది సతీష్,వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు,మేధావులు,ధార్మిక నాయకులు హాజరయ్యారు.

## గుడిబండ యు.టి.ఎఫ్. ఆధ్వర్యంలో మహాసభలకు పిలుపు

**యు.టి.ఎఫ్. నాల్గవ జిల్లా మహాసభ**

**- డిసెంబర్ 28న మడకశిరలో ఘనంగా**



**గుడిబండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23 :** గుడిబండ:మండలంలోని జెడ్.పి.హెచ్.ఎస్. (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) నందు యు.టి.ఎఫ్. గుడిబండ మండల అధ్యక్షులు శ్రీ ఈ. శివా నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీ కరుకన్న ఆధ్వర్యంలో, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీ కె. భూతన్న, జిల్లా కార్యదర్శి శ్రీ డి. నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్షులు వి.ఎన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి వై. జోగప్ప సమక్షంలో, గుడిబండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోవిందప్ప చేతుల మీదుగా యు.టి.ఎఫ్. నాల్గవ జిల్లా మహాసభల పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిసెంబర్ 28, 2025 (ఆదివారం) ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణంలోని రెడ్ల భవనములు విశ్రాంతి భవనంలో జరగనున్న యు.టి.ఎఫ్. నాల్గవ జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించేందుకు గుడిబండ మండలంలోని యు.టి.ఎఫ్. సభ్యులు, ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నగరంలో 5సబ్ స్టేషన్లు, భూగర్భ విద్యుత్ కేబుల్ కు ప్రతిపాదనలు

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**5ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు**

**నగరంలో మెరుగైన భద్రత కోసం భూగర్భ కేబుల్ వేయాలని విజ్ఞప్తి**



అనంతపురం డిశంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

అనంతపురం నగరంలో విద్యుత్ వినియోగం రోజు రోజుకీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో నాణ్యమైన సరఫరా కోసం అదనపు విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయించిన ఎమ్మెల్యే మంగళవారం విజయవాడలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిశారు. నగరంలో విద్యుత్ డిమాండ్ను ఎక్కువగా ఉందని, నివాస మరియు వాణిజ్య రంగాలకు నిరంతరాయంగా సరఫరాను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఐదు అదనపు 33/11%ఖ౦% విద్యుత్ సబ్‌స్టేషన్‌లను మంజూరు చేయాలని కోరారు. ఇందులో లక్ష్మీనగర్ (ఇండోర్), ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, ఏ.నారాయణపురం, ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతం, కళ్యాణదుర్గం రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరం ఉన్న అంచనాలను మంత్రికి వివరించారు. మరోవైపు పెరుగుతున్న పట్టణ మౌళిక సదుపాయాల కోసం, భద్రత దృష్ట్యా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో విద్యుత్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా అదనపు సబ్ స్టేషన్లు తీసుకురావడంతో పాటు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**సి.సి.టి.ఎన్.ఎస్, సి.డి.ఆర్ ఎనాలిసిస్, ఎ.పి-కాప్స్, ఈ-సాక్ష్య, సాంకేతికపరమైన దర్యాప్తు నైపుణ్యాలపై పట్టు సాధించాలి**

**పోలీస్ సిబ్బందికి ఐ.టి ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యాల పెంపొందించే రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**




**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పోలీస్ సిబ్బంది ఎప్పటి కప్పుడు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తిం చాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సిబ్బందికి ఐ.టి ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యాల పెం పొందించే రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. సి.సి.టి.ఎన్.ఎస్, సి.డి.ఆర్ ఎనాలిసిస్, టవర్ డంప్ ఎనాలిసిస్, ఎ.పి-కాప్స్, ఈ-సాక్ష్య, తదితర సాంకేతికపరమైన దర్యాప్తు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. ఎన్.సి.ఆర్.పి పోర్టల్, మీ సేవా పోర్టల్, పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ లలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకునేలా నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎస్.పి సూచించారు. పూర్తి స్థాయిలో టెక్నికల్ స్కిల్స్ సాధించేవరకూ ప్రత్యేక శ్రద్ధ తో కోర్స్ నేర్చుకోవాలన్నారు. నేర్చుకునే క్రమంలో సందేహాలుంటే మళ్ళీ అడిగి తెలుసుకోవాలన్నారు. వృత్తిపరమైన సమస్యలుంటే తనదృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వర రెడ్డి, ఐ.టి కోర్ టీమ్ సిబ్బంది, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళీరాజు



**కాకినాడ జిల్లా డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** ప్రత్తిపాడు మండలం బవురువాక గ్రామపంచాయతీ దోపర్తి గ్రామంలో దుశ్చర్తి పాపారావు గారు కొంతకాలంగా కాలికి ఇన్ఫెక్షన్ అవి బాధపడుతున్నారు పాపారావు గారిని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి పాపారావు గారికి ధైర్యం చెప్పి ఆ గిరిజన నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %౦% నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు %౦% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజుఈకార్యక్రమంలో బవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,వైస్ సర్పంచ్ గెద్దం వెంకటరమణ ,బుద్రాకృష్ణ ,కర్రి పట్టాలయ్య ,బుద్రా నూకరాజు ,బొల్లు నాగేశ్వరరావు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,దుశ్చర్తి కుటుంబ సభ్యులు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గుడిబండ విద్యార్థినికి వక్తృత్వ పోటీలో జిల్లా స్థాయి బహుమతులు

**జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న బి. కుసుమ**



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23:** గుడిబండ :మండలంలోని మహాత్మ జ్యోతిబా బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని బి. కుసుమ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి, జిల్లా స్థాయిలో తృతీయ బహుమతిని సాధించింది.ఈ బహుమతులను పుట్టపర్తిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థిని కుసుమను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. వరలక్ష్మి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జగదీష్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. తల్లిదండ్రులు తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానికులు కుసుమకు శుభాకాంక్షలు తెలియజేశారు

## రచ్చబండ కార్యక్రమంలో కోట్ల సూర్య



**డోన్ (ప్రజా జ్యోతి :** పట్టణంలోని 9వ వార్డులో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, త్రాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, సంక్షేమ పథకాలు వంటి అనేక అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్య లను శ్రద్ధగా విన్నారు.ఎమ్మెల్యే కోట్ల సూర్య మాట్లాడుతూ, పాతపేట ప్రాంతంలో ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని రాబోయే వారం పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే రైల్వే గేట్ల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్కు సంబంధించిన ర్యాంప్ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కోట్ల హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు సమానంగా చేపడతామని తెలిపారు.

# కర్లపాలెం-పెద్దపులుగువారి పాలెం రహదారి అభివృద్ధికి శంఖుస్థాపన

**రూ.4.75 కోట్లతో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం**

**గ్రామీణ అభివృద్ధికి కీలక అడుగు**

**: మంత్రి కొలుసు పార్థసారథి**



**బాపట్ల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా కర్లపాలెం గ్రామం నుండి పెద్దపులుగువారి పాలెం వరకు రహదారి అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. మంగళవారం రాత్రి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార%-%పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి రూ.4.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 కిలోమీటర్ల పొడవైన రహదారి పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యమని అన్నారు. రహదారి అభివృద్ధి ద్వారా రైతులు, విద్యార్థులు, కార్మికులు సులభంగా రవాణా సౌకర్యాలు పొందుతారని తెలిపారు. ఈ రహదారి పూర్తయితే కర్లపాలెం, పెద్దపులుగువారి పాలెం గ్రామాల మధ్య ప్రయాణ సమయం తగ్గి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి నాణ్యమైన పనులు చేపడతామని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, బాపట్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధితో తమ గ్రామాలకు శాశ్వత పరిష్కారం దక్కిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం





**రాయచోటి డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో భద్రత, గౌరవం, పరస్పర మర్యాద మరియు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మంగళవారం నాడు లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురక్షితమైన, సమానత్వంతో కూడిన విద్యా వాతావరణాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత మరియు శిశు సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లా కు చెందిన సైకో–సోషల్ కౌన్సిలర్ శ్రీమతి అత్తర్ ఫీమా అంజుమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు శారీరకంగా మాత్రమే కాకుండా మాటల ద్వారా, హావభావాల ద్వారా, సంకేతాల ద్వారా మరియు డిజిటల్ మాధ్యమాల్లో కూడా జరుగుతాయని తెలిపారు. ముందస్తు అవగాహనే ఉత్తమ నివారణ అని ఆమె స్పష్టం చేశారు.లైంగిక వేధింపులు అంటే ఏమిటి, విద్యార్థుల హక్కులు%–%బా ధ్యతలు, నివారణ చర్యలు, ధైర్యంగా ఫిర్యాదు చేసే సంస్కృతి, లింగ సమానత్వం మరియు పరస్పర గౌరవ భావాలపై ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. తప్పును ప్రశ్నించడం బలహీనత కాదని, అది హక్కు అని, మహిళా సెల్, కౌన్సిలర్లు, అధికార యంత్రాంగం వంటి సహాయక వ్యవస్థలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవి శ్వాసంతో, అప్రమత్తంగా, భయపడకుండా ఉండాలని, విద్యా ర్థులు గౌరవంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూ చించారు. సురక్షిత క్యాంపస్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు అందరూ కలిసి అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో లింగ సున్నితత్వం పెరిగిందని, మానసిక ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం మెరుగుపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగాధిపతి కే. విశాలాక్షి, అధ్యాపకురాలు సునీత, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లపూడి ఫ్లై ఓవర్ పైకి ఎగ్జిట్, ఎంట్రీలు ఉండే విధంగా డిజైన్... ఎమ్మెల్యే వసంత...!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో గొల్లపూడి గ్రామంలో ప్రధాన రహదారిపై నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ గురించి గ్రామస్తుల అభిప్రాయ సేకరణకు మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గొల్లపూడి గ్రామ ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును అలానే ఉంచుతూ డివైడర్ మధ్యలో ఒకే పిల్లర్ తో నాలుగు లైన్ల ఫ్లై ఓవర్ నిర్మించడంతో పాటు ఫ్లై ఓవర్ పైకి ఎగ్జిట్, ఎంట్రీలు ఉండే విధంగా డిజైన్ చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం తర్వాత కింద ఉన్న రోడ్డు డీ నోటిఫై గురించి తదుపరి ఆలోచించి నిర్ణయం తీసుకుందామన్నారు.అలాగేవెస్ట్ బైపాస్ కు సర్వీస్ రోడ్లు, కొండపల్లి నుంచి మిల్క్ ప్రాజెక్టు వరకు రైల్వే ట్రాక్ ఇరువైపులా డ్రెయిన్ల నిర్మాణానికి కూడా ఎంపీ గారు కృషి చేశారని అన్నారు. రాయనపాడు వద్ద ఆర్.ఓ.బిల నిర్మాణం కూడా త్వరలోనే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దె అనురాధ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు...!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారంఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన శ్రీమతి గద్దె అనురాధ ని విజయవాడలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. సమర్థవంతమైన నాయకత్వానికి సీఎం చంద్రబాబు పదవి బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే క్రమంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. అందరం ఐకమత్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను మరణం వరకు తీసుకెళ్లిన పాలన వైసీపీ ది

### కూటమిపాలనలో అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతుంది.గత వైసిపి పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఏపీదే అగ్రస్థానం

### గాజుల ఖాదర్ బాషా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి



**రాయచోటి డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** వైసీపీ నాయకుల వక్ర బుద్ధి మారడం లేదని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరైతుల ఆదాయం పెంచేందుకు అనేక రాయితీలు చంద్రబాబు నాయుడు గారు ఇస్తున్నారని ఉద్యానవన పంటలు కూడా కళకళలాడేలా ముఖ్యమంత్రి గారు చేస్తున్నారని ఈరోజు రైతులు చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో సంతోషంగా ఉన్నారని అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే వారి ఖాతాల్లో రెండు విడతల్లో ఒక్కొక్కరికి 14 వేల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు గతంలో వైసీపీ ప్రభుత్వంలో హత్య రాజకీయాలు కక్ష సాధింపులతో రైతులు నష్టపోయారని చెప్పారు రైతుల ఆత్మహత్యల్లో చూస్తే వైసీపీ ప్రభుత్వంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేదని ఇప్పుడు రైతులు హాయిగా నిద్రపోతున్నారని చెప్పారు దేశంలో ఉన్న రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్ర మొదటి స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కానీవైసిపి నాయకులు అభివృద్ధికి సహకరించాలి కానీ రోడ్లెక్కి నానా చేష్టలు చేస్తున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు మెడికల్ కాలేజీల విషయంపై కూడా వైసిపి రాద్ధాంతం చేస్తుందని వైసిపి కోటి సంతకాల సేకరణ ఒక బూటకమని ఐదు కోట్ల మందిలో కోటి మంది సంతకాలు చేశారంటే నమ్మశక్యము కాదని వారి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చెప్పారు ఇప్పటికే హైకోర్టు పిపిపి విధానాన్ని సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో సంబేపల్లి మండల అధ్యక్షుడు శివారెడ్డి జయరాం రెడ్డి సాంబశివరెడ్డి వెంకటరెడ్డి రమణారెడ్డి రోఫా కాసిం తదితరులు పాల్గొన్నారు

## ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి: వై ధరణిధర్ రెడ్డి



**ఎమ్మిగనూరు డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా వెనకబడిన పశ్చిమ ప్రాంతం ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్సిపి యువ నాయకులు వై ధరణిధర్ రెడ్డి రిలే నిరాహార దీక్షకు మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన ఆదోని ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే జిల్లా తోనే సాధ్యమని తెలిపారు. ఈ ప్రాంతమంతా ఎక్కువగా వలసలు వెళ్తున్నారు, వారికి ఉద్యోగ అవకాశాలు జూన్ ఉపాధి అందుతా అందుతున్నాయని అన్నారు. అలాగే ఎమ్మిగనూరు కూడా అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా జిల్లా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఆధ్యాత్మిక వెల్లువ - ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం



**ఎటపాక,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ధనుర్మాస శోభ సంతరించుకుంది.పవిత్ర ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం స్థానిక నివాసి ఐన కరి పెద్ద శ్రీనివాసరావు గృహంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆంజనేయ స్వామిని స్తుతిస్తూ భక్తులందరూ కలిసి చేసిన చాలీసా పారాయణం, భజనలు మరియు భగవన్నామస్మరణతో ఆప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఆలయ కమిటీ సభ్యులు మరియు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ధనుర్మాసం వంటి పవిత్ర సమయంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని, ప్రజల మధ్య శాంతి,సౌభ్రాతృత్వం, ఐక్యతా భావాలు పెంపొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, యువకులు మరియు మహిళలు విశేషంగా పాల్గొన్నారు. పారాయణం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ గావించారు.

## ఆర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం - జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి



**డిసెంబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మహిళా సాధికారత సాధనకు, బాలికల విద్యా–నైపుణ్య సామర్థ్యాల పెంపునకు చక్కటి వేదికగా నిలిచిన ఆర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా బాలికలకు, మహిళలకు విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్తి హోమ్ (ఆర్తి విలేజ్) ప్రాంగణాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందర్శించి హోమ్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు పుచ్చలపల్లి సంధ్యా, సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకు ఆర్తి ఫౌండేషన్ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్‌కి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్తి విలేజ్‌లోని ప్రతి విభాగాన్ని సందర్శించి, అందిస్తున్న సేవలను, పనితీరును ప్రశంసించారు. ఆర్తి విలేజ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ ను సందర్శించి, వంటకాల తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం సంస్థలో పనిచేసే సిబ్బందిని, అక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థినులు పరామర్శించి పలకరించారు.అనంతరం ఆర్తి హోమ్ ద్వారా కడపలోని 10 స్లమ్ ఏరియాల్లో నిర్వహించబడుతున్న విద్యా, యువత అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్వహకురాలు ప్రభుత్వ యంత్రాంగం తరపు మద్దతును కోరారు. అందుకు తమ తరపున పూర్తి సహాయ–సహకారాలను అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు....!!



**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వర రావు):** మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అలాగే పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) లు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో నూతన ఏడాది 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్లు రూపొందించగా, ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ు పాల్గొన్నారు.

## మండల స్థాయి శిక్షణ కార్యక్రమం..


శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో తాహీర్ హుస్సేన్



**చాగలమర్రి , డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** మండలంలోని వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు మంగళవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆదాయ వనరుల పెంపునకు, సాంకేతిక వ్యూహాలు అనే అంశంపై రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ ఆధ్వర్యంలో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్లు కామిరెడ్డి ప్రసన్నకుమార్, నరేంద్ర మధులత, శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణకు హాజరయ్యేవారు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబరు, తీసుకుని రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు మన్నే సుబ్బారెడ్డి

### రైతుల కష్టం వెలకట్టలేనిది రైతుల రుణం తీర్చలేనిది



జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23న దేశవ్యాప్తంగా ప్రతిఏటా నిర్వహిస్తారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకుంటారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దయి, కౌలు దారీ చట్టం అమలు లోకి వచ్చింది. రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించింది. ఈ సందర్భంగా రైతులందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి.

## గురుకుల పాఠశాలను సందర్శించిన అంకేం ఇందిరా ప్రియదర్శిని...!!






**జి.కొండూరు:( డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు... మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని అలాగే కుంటముక్కల ఎంపిటిసి సభ్యురాలు సందిపాము జయలక్ష్మి, గడ్డమణుగు ఎంపిటిసి సభ్యురాలు నూతక్కి అపర్ణ మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో..కుంటముక్కల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో తెలుగు మహిళ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం

**ఖమ్మం :** అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు.తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టివిక్రమార్క తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తోలు తీస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారని, తాము వారిలా మాట్లాడలేమని పేర్కొన్నారు. అలా మాట్లాడే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని భట్టివిక్రమార్క అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్.. డిసెంబర్ 31 వరకే ఛాన్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం 9,79,506 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఈ మేరకు ఇప్పటి వరకు పరీక్ష ఫీజులు చెల్లించినట్లు పేర్కొంది. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇప్పటికే వరకు ఫీజు చెల్లించకపోతే.. అటువంటి వారికి మరో అవకాశం ఇస్తూ బోర్డు తాజాగా కీలక ప్రకటన జారీ చేసింది. రూ.2 వేల ఆలస్య రుసుంతో డిసెంబరు 31వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది.తాజా ప్రకటన మేరకు డిసెంబర్ 31వ తేదీ వరకు విద్యార్థులు ఆయా జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్‌లకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. కాగా ఈ ఏడాది అక్టోబరులో పరీక్షల ఫీజు షెడ్యూల్ ప్రకటించగా.. ఇందులో ఇచ్చిన వివరాల ప్రకారం ఆలస్య రుసుం గడువు డిసెంబరు 15వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో ఈ నెలాఖరు వరకు పరీక్ష ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనుండగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18వ తేదీ నిర్వహించనున్నారుఐబీపీఎస్ ఆర్ఆర్బీ చీఎం స్కేల్ ఎ 2025 మెయిన్స్ పరీక్ష మరో ఐదు రోజుల్లో జరగనుంది. ఈ క్రమంలో ఆర్ఆర్బీ అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. డిసెంబర్ 28న జరగనున్న మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్ లేదా రోల్ నంబర్, పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద రూరల్ బ్యాంకుల్లో మొత్తం 13,217 పోస్టులను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఇందులో 3, 907 స్కేల్ ఎ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు ఉన్నాయి. మెయిన్స్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూకి పిలుస్తారు.

# పిల్లల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### : మంత్రి కొలుసు పార్థసారథి



**బాపట్ల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్రంలో విద్యను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని, పిల్లలకు నాణ్యమైన భవిష్యత్తు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రంలో సీఎం అష్యూరెన్స్ ద్వారా రూ.148.80 లక్షలు, పీఎం శ్రీ పథకం కింద రూ.64.70 లక్షలతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనాన్ని మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,2024 డిసెంబర్ 7న ఈ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా పాఠశాల సమస్యలను పరిశీలించి, సీఎం అష్యూరెన్స్ ద్వారా నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాది లోపే భవన నిర్మాణం పూర్తవడం రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు లేవు అనే బోర్డు పెట్టే పరిస్థితి తీసుకురావడమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని చెప్పారు.మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకుపైగా ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, ఇకపై ప్రతి సంవత్సరం డీఎస్సీ ద్వారా నియామకాలు జరుగుతాయని మంత్రి వెల్లడించారు.డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పాఠశాల భవనం పూర్తవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళికతో ప్రత్యేక బోధన అందిస్తున్నామని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ%ౌ%ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, విద్య రంగంలో సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో పనిచేస్తున్నారని అన్నారు. పీఎం శ్రీ నిధులతో పాటు సీఎం అష్యూరెన్స్ ద్వారా నిధులు మంజూరు కావడంతో ఏడాది లోపే భవన నిర్మాణం పూర్తయ్యిందన్నారు.ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ%ౌ%బాపట్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పాఠశాల భవనాల నిర్మాణం జరగడం గర్వకారణమన్నారు. ఈ పాఠశాలకు విశిష్ట చరిత్ర ఉందని, ఇక్కడ చదివినవారు ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. పీఎం శ్రీ పథకం కింద రూ.10 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే అందించిన 5 వేల నోట్‌బుక్స్‌ను మంత్రి, జిల్లా కలెక్టర్, ఎంపీ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, ఆర్డీఓ గ్లోరియా, డీఈఓ డి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రఘునాధ్ రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్‌లకు నోటీసులంటూ ప్రచారం





**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక దశకు చేరుకుంది. ఈ వ్యవహారంలో గత ప్రభుత్వంలోని కీలక నేతలకు సిట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు త్వరలోనే నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల అనంతరం ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే ట్యాపింగ్ జరిగినట్లు కీలక నిందితుడు ప్రభాకర్ రావు పేర్కొన్నట్లు సమాచారం. సిట్ అధికారులు రివ్యూటీ కమిటీలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను మరోసారి విచారించారు. సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావును కూడా విచారించిన అధికారులు, అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ నంబర్ల మంజూరు, అందుకు అనుమతులపై ప్రశ్నించారు. మాజీ ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఐపీఎస్ అధికారి నవీన్ చంద్రకు సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు పలు ఆసక్తికర విషయాలను గుర్తించారు. ఒక ప్రముఖ టీవీ ఛానల్ ఎండీతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ట్యాపింగ్ చేయించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే, మరికొంతమంది ప్రముఖులపై నిఘా ఉంచేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ఈ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, పౌర సమాజ ప్రతినిధులు, సొంత పార్టీ నేతలపై కూడా నిఘా పెట్టారనే కోణంలో దర్యాప్తు సంస్థ లోతుగా విచారణ జరుపుతోంది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు అరెస్టై బెయిల్ మీద విడుదలయ్యారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు విదేశాల్లో ఉండటంతో ఆయనను రప్పించేందుకు ప్రభుత్వం 'రెడ్ కార్నర్' నోటీసులు జారీ చేయడంతో ఆయన భారత్ కు వచ్చి విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారేందుకు కొందరు అధికారులు సిద్ధమైనట్లు ఇటీవల ప్రచారం జరిగింది. దీంతో గత ప్రభుత్వంలోని రాజకీయ పెద్దలకు ఈ కేసుతో ఉన్న సంబంధంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు సైతం ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com